# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 11 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 38 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ ఋతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:46 PM. దిన ఆనందాది యోగము : ఛత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలు

జులై 10న ఉపఎన్నికలు




న్యూఢిల్లీ,జూన్10: దేశంలోని ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు జులై 10 న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. రుపౌలీ (బీహార్),

మిగతా 2లో..

## సోనియా కుటుంబంతో హసీనా భేటీ

ఆత్మీయంగా పకలరించుకున్న నేతలు



న్యూఢిల్లీ,జూన్10: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను.. బంగ్లాదేశ్

మిగతా 2లో..

# గత శాఖలు పునరావృతం..

## మంత్రులకు శాఖల కేటాయింపు

- పాత మంత్రులకు తిరిగి అవే శాఖలు
- హోంమంత్రిగా అమిత్ షా.. రాజ్‌నాథ్‌కు రక్షణశాఖ
- నిర్మలకు ఆర్థిక శాఖ,..జైశంకర్‌కు విదేశాంగ శాఖ
- నితిన్ గడ్కరీకి రోడ్డురవాణా... అశ్వినీ వైష్ణవ్‌కు రైల్వే
- రామ్మోమన్ నాయుడుకు పౌరవిమానయానం
- కిషన్ రెడ్డికి గనుల శాఖ.. బండికి హోం సహాయశాఖ
- దక్షిణాది మంత్రులకు అప్రధాన శాఖలు

**ఉత్తరాది వారికే పెద్దపీట వేసిన మోడీ**



న్యూఢిల్లీ,జూన్10: ప్రధాన పోర్టుఫోలియోలను ప్రధాని బిజెపి నేతలకే కేటాయించారు. దక్షిణాది రాష్ట్రాలకు అప్రధాన కేటాయింపులు చేశారు. కేవలం ఉత్తరాది వారికే ప్రధాన శ్రాఖలు కేటాయించడం గమనించవచ్చు. అలాగే పాతవారికి పాతశాఖలనే కేటాయించడం విశేషం. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నితన్ గడ్కరీలకు గతంలో నిర్వహించిన శాఖలనే కేటాయించారు. అమిత్ షాకు హోం, నిర్మలకు ఆర్థికశాఖ, నితిన్ గడ్కరీకి రోడ్డు,రవాణా, రాజ్‌నాథ్‌కు రక్షణశాఖలను కేటాయించారు. ఈమేరకు కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. టిడిపి నుంచి కొత్తగా కేబినేట్‌లో చేరిన రామ్మోమన్ నాయుడుకు కేంద్ర విమానయాన శాఖను కేటాయించారు. ఇప్పటి వరకు దీనిని జ్యోతిరాదిత్య నిర్వహించారు. భాజపా సీనియర్ నేత నితిన్ గడ్కరీకి మరోసారి రోడ్లు, రవాణా శాఖ కేటాయించారు. మోదీ 2.0లో విదేశీ వ్యవహారాల బాధ్యతలను చేపట్టిన జై శంకర్‌కు మళ్లీ అదే శాఖ బాధ్యతలను అప్పగించారు. ఆర్థిక శాఖ బాధ్యతలను మళ్లీ నిర్మలమ్మకే ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి రామ్మోహన్ నాయుడికి పౌరవిమానయాన బాధ్యతలు అప్పగించారు. ప్రధాని మోదీతో పాటు ఆదివారం 71 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా.. 36 మంది సహాయ మంత్రులుగా, ఐదుగురు స్వతంత్ర

మిగతా 2లో..

## కలిసి పనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దాం

- ప్రజలకోసం పనిచేయడమే లక్ష్యంకావాలి
- కార్యాలయ ఉద్యోగులతో భేటీలో మోడీ పిలుపు
- బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ
- స్వాగతించిన కార్యాలయ సిబ్బంది
- పీఎం కిసాన్‌నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం
- ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని
- పేదలకోసం 3కోట్ల ఇళ్ల నిర్మాణం

**తొలి కేబినేట్‌లో మోడీ నిర్ణయం**

న్యూఢిల్లీ,జూన్10: మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నరేంద్రమోదీ పీఎంఓ సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వం అంటే మోదీ ఒక్కరే కాదని, ఎంతోమంది ఆలోచనల సమాహారమని అన్నారు. పదేళ్ల క్రితం పీఎంఓ అంటే ఒక అధికార కేంద్రం అనే భావన ఉండేదన్నారు. అలాగే తాను నిత్యం ఉత్సాహంగా ఉండటానికి గల రహస్యాన్ని వెల్లడించారు. 'పీఎంఓ ఒక అధికార కేంద్రంలా ఉండాలన్నది నా విధానం కాదు. నేను అధికారం కోసం జన్మించలేదు. 2014కు ముందున్న భిన్నమైన పరిస్థితులను మార్చే దిశగా నిర్ణయాలు తీసుకున్నాం. పీఎంఓ ఎప్పుడూ ప్రజల కోసం పని చేయాలి. అది మోదీ పీఎంఓగా ఉండకూడదు. మనందరి లక్ష్యం..

మిగతా 2లో..

## బిజెపిలో సంస్థాగత మార్పులకు రంగం సిద్ధం

నడ్డా కేబినేట్‌లో చేరడంతో మారనున్న బిజెపి

- నితీశ్, బాబులను రెచ్చగొడుతున్న ఇండికూటమి
- మీడియాతో మంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,జూన్10: బీజేపీలో సంస్థాగతంగా కీలక మార్పులు జరగబోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకోవటంతో ఆయన స్థానంలో మరొకరిని తీసుకుంటారని తెలిపారు.

మిగతా 2లో..



## సజావుగా ధాన్యం కొనుగోళ్లు

- గతంకన్నా మిన్నగా సేకరణ
- హరీష్‌రావు పనీపాటలేక విమర్శలు

**మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



హైదరాబాద్,జూన్10: ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ ప్రభుత్వం కొత్త రికార్డు సాధించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. గతాన్ని మించి ధనా÷-యం కొనుగోళ్లు జరిగాయని అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావుకు పనీపాట లేలని.. అందుకే ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత పార్టీలో ఉనికి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పరిస్థితి ఎందుకు ఇలా అయిందోనని హరీష్ తన మామని నిలదీయాలన్నారు. గాయిగాయి చేయడం హరీష్ మానుకోవాలని హితవు పలికార్చు,÷ళిదు(సోమవారం) అసెంబ్లీ

మిగతా 12లో..

## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

- పలువురికి నోటీసులు ఇచ్చిన చంద్రఘోష్ కమిటీ
- విచారణకు రావాలని నిర్మాణ సంస్థలకు ఆదేశాలు

హైదరాబాద్,జూన్10: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై చంద్ర ఘోష్ కమిటీ విచారణ చేపట్టింది. తాజాగా ఈ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్టును ఇప్పటికే చంద్ర ఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్టుపై పలు

మిగతా 12లో..

# జాబితాను సిద్ధం చేయండి

## అర్హులైన రైతులను గుర్తించండి

- ఆగస్టు 15లోపు రుణమాఫీ పూర్తి
- పంట రుణమాఫీకి విధివిధానాలను రూపొందించండి
- రూ. 2 లక్షలలోపు రుణాల రైతులను రూపొందించండి
- బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించండి
- కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు రావద్దు
- అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**పంట రుణమాఫీపై వ్యవసాయ అధికారులతో సమీక్ష**



హైదరాబాద్,జూన్10: పంట రుణమాఫీకి సంబంధించిన విధి విధాలను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరతామని స్పష్టం చేశారు. రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,

మిగతా 2లో..

## ఏకోపాధ్యాయ పాఠశాలు కొనసాగుతాయి

- 2వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ
- మెగా డిఎస్సీతో టీచర్ల నియామక ప్రక్రియ
- ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను ప్రోత్సహించాలి
- ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చినవారే
- టెన్త్‌లో పది గ్రేడ్ సాధించిన విద్యార్థులకు సన్మానం
- వందేమాతరం ఫౌండేషన్ కృషిని అభినందించిన సిఎం రేవంత్
- సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్ష

హైదరాబాద్,జూన్10: ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా తమ ప్రభుత్వం ముందుకెళుందని ఉద్ఘాటించారు. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్

మిగతా 2లో..

## గొర్రెల స్కామ్‌లో ఏసీబీ దూకుడు

కస్టడీలోకి మాజీ ఎండి, తలసాని ఓఎస్డీలు

హైదరాబాద్,జూన్10: తెలంగాణలో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులుదూకుడు పెంచారు. నిందితులను ఏసీబీ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. సోమవారం మాజీ

మిగతా 12లో..



## బిజెపిలోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- హరీష్ నాయకత్వంలో చేరేయోచన!!
- కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ వ్యాఖ్యల దుమారం
- అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవన్న హరీష్
- తెలంగాణ టిడిపిలోకి మల్లారెడ్డి ?

**జోరుగా ఊహాగానాలు ప్రచారం**



హైదరాబాద్,జూన్10: అసలే తెలంగాణ అసెంబ్లీ ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మాజీ సీఎం కేసీఆర్‌ను మరింత నిరుగార్చాయి. దాంతో బీఆర్ఎస్ మనుగడపై అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందని సైతం కొందరు నేతలు వ్యాఖ్యానించారు. పార్టీని కాపాడేందుకు కేసీఆర్ కొత్త వ్యూహానికి తెరలేపారని, అందులో భాగంగానే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బీజేపీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకునేందుకు కేసీఆర్ తన మేనల్లుడు హరీష్ రావును బీజేపీలోకి

మిగతా 2లో..

## సిక్కిం సిఎంగా తమాంగ్ ప్రమాణం



గ్యాంగ్‌టెక్,జూన్10: సిక్కిం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రేమ సింగ్ తమాంగ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని గంగ్‌టాక్‌లోని పల్జోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తమాంగ్ చేత ఆ రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ ప్రసాద్ ఆచార్య ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు.

మిగతా 12లో..



## అనర్హులకు పెన్షన్ల తొలగింపు

- రేషన్ కార్డుల్లోనూ కోత
- అప్పడే కొత్త పెన్షన్లు, కార్డుల జారీ
- మంత్రి పొంగులేటి ప్రకటనతో అనర్హుల్లో గుబులు

ఖమ్మం,జూన్10: తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఇస్తుందని ప్రకటించినా, అనర్హులను గుర్తించి పెన్షన్లను, కార్డులను ఎత్తేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కొత్త రేషన్ కార్డుల జారీపై ఇదివరకే రాష్ట్ర మంత్రులు పలు సందర్భాలలో ప్రస్తావించారు. అర్హులైన లబ్దిదారులు పథకాల కోసం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకోవడం తెలిసిందే. ఈ సమయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. పరిశీలన చేసి లబ్దిదారులల్లో అనర్మల పింఛన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యలతో ఆసరా పెన్షన్ తొలగిస్తారని పెన్షన్ లబ్దిదారులు, ఇతర పథకాల లబ్దిదారుల్లో సైతం ఆందోళన మొదలైంది. ఆసరా పెన్షన్లపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ర్హులైన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయని, ఇప్పటివరకూ కొనసాగుతున్న ఆసరా పెన్షన్లపై పరిశీలన చేస్తామన్నారు పొంగులేటి. ఎవరైనా పైరవీ చేసి ఆసరా పింఛన్ పొందుతున్నట్లు గుర్తిస్తే వారి

మిగతా 12లో..

## ముగిసిన టీఎస్ పీజీఈసెట్ పరీక్ష

హైదరాబాద్,జూన్10: టీఎస్ పీజీఈసెట్ –2024 ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్, వరంగల్‌లో ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మ్, ఎం ఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించారు.

మిగతా 12లో..

## 'ప్రజావాణిని వినియోగించుకోవాలి'

మంచిర్యాల జిల్లా జన్నారం మండల్ ప్రజా జ్యోతి జూన్ 10: ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జన్నారం మండల అధికారులు సూచించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రభుత్వ



ఆదేశాల మేరకు సోమవారం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వారు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జన్నారం ఎంపీడీవో శశికళ, తాహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో రవీందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సహాయం అందించిన విశ్వబ్రాహ్మణులు

మంచిర్యాల జిల్లా జన్నారం మండల్ ప్రజా జ్యోతి జూన్ 10 జన్నారం మండలంలోని కలమడుగులో చటన్నోజ్ రాజన్న కుటుంబానికి



విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు అండగా నిలిచారు. ఇటీవల వచ్చిన ఈదురు గాలులతో రాజన్న ఇంటి పై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. సోమవారం వారు రాజన్న ఇంటికి వెళ్లి ఇంటిపై కొత్త రేకులు వేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేశరజి వెంకటేష్ చారి, శ్రీరాముల సత్తయ్య, ఉళ్లేంగుల సత్యనారాయణ, శ్రీరాముల నరేష్, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

మందమర్రి , జూన్ 10 ప్రజాజ్యోతి : నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో అంకితభావంతో పని చేయాలని



మందమర్రి ఏరియా జీఎం ఎ. మనోహర్ అన్నారు. సోమవారం శాంతిఖని గనిని ఆయన సందర్శించారు. ముందుగా గని ప్లాన్లను పరిశీలించి, అండర్ గ్రౌండ్లో వివిధ పని స్థలాలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు ఉత్పత్తి పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంతిఖని ఏజెంట్ విజయ్ ప్రసాద్ కాలరీ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హ, గ్రూప్ ఇంజనీర్ బసవరాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీనిధి నృత్యాలయం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు

మందమర్రి , జూన్ 10 ప్రజాజ్యోతి: శ్రీనిధి నృత్యాలయం సీసీసీ నస్పూర్ లో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా నృత్య గురువు కాపుడి వసుధ ఆధ్వర్యంలో మందమర్రికి





చెందిన సునార్కర్ ఆరాధ్య శ్రీనిధి నృత్యాలయంలో శిక్షణ తీసుకొని నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ కూచిపూడి కళా సంస్థ అయిన రుద్ర కూచిపూడి కళాక్షేత్రం యొక్క ప్రశంసా పత్రంను రుద్ర కూచిపూడి కళాక్షేత్రం వ్యవస్థాపకులు మాచిరాజు రాజేష్ చేతుల మీదగా ప్రశంసా పత్రం సునార్కర్ ఆరాధ్య అందుకుంది. ఈ కార్యక్రమంలో మన నృత్య కళాకారుల అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు, నృత్య గురువులు మోహిని, గట్టు రేఖ, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల ఫిజులపై కలెక్టర్ ప్రత్యేక కమిటీ వెయ్యాలి

### బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు చంద్రశేఖర్

నిర్మల్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ) ప్రైవేటు పాఠశాలాల్లో ఫిజులు వ్యవహారం పై జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీ వేయాలని బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ అన్నారు.



సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో యూనిఫామ్ మరియు షూ అమ్మకాలు చేయవద్దని హైదరాబాద్ మరియు మేడ్చల్ జిల్లా విద్య శాఖ అధికారులు ఇచ్చినట్లుగా నిర్మల్ జిల్లా విద్య శాఖ అధికారులు ప్రొసీడింగ్ ఇవ్వాలని ఆయన అన్నారు . లేకుంటే సామాన్య మధ్యతరగతి కుటుంబాల వాళ్లకు చాలా ఇబ్బంది జరుగుతుందని ఆయన అన్నారు.

## మున్సిపల్ కార్మికుడి మృతిపై వెంటనే విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### కార్మికుడి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి.

మంచిర్యాల ( జిల్లా ప్రజాజ్యోతి ) న్యూస్ 10 క్యాతనపల్లి మున్సిపాలిటీ లో వేముల రాజయ్య అను కాంట్రాక్ట్ కార్మికుడు శనివారం రోజున ఉదయం విధులు నిర్వహిస్తున్న సందర్భంలో రాజయ్యకు వాంతులు, విరోచనాలు అవడంతో తోటి కార్మికులు గుర్తించి రాజయ్య పరిస్థితిపై సూపర్వైజర్ కు సమాచారం అందించారు. సూపర్వైజర్, అధికారులు చెప్పడంతో రాజయ్యను చెత్త ఎత్తేట్రాలీలో ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న తన ఇంటికి తీసుకెళ్లి వదిలేశారు.దీంతో వారి కుటుంబ సభ్యులు 108 ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రాజయ్యను తరలించారు.అపస్మారక స్థితిలో ఉన్న రాజయ్యను డాక్టర్లు చూసారు. కాసేపయ్యాక రాజయ్య మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించి వాళ్ళ కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది. పూర్తిగా రాజయ్య చనిపోవడానికి కారణం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే అని మనకు కనిపిస్తుంది.గతంలో ఇదే మున్సిపల్ లో పనిచేసే ఇద్దరు కార్మికులు అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదానికి గురి కావడం జరిగింది. అయినా అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు. ఈరోజు అదే నిర్లక్ష్యంతో ఒక ప్రాణం పోయింది.ఒక కుటుంబం రోడ్డున పడింది. జిల్లా కలెక్టర్ గారు స్పందించి కార్మికుడు మృతి పైన సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.మృతి చెందిన కార్మికుడి కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి. పనిచేసే కార్మికులకి సేఫ్టీ పరికరాలు ఇవ్వాలి. ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ చేయించాలి. ఇలాంటి ఘటనలు పునవృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి.



కార్మికులను కాపాడాలి. లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## నిర్మల్ జిల్లాలో డబుల్ బెడ్ రూములలో అమ్మకం

### ఎం సిపిఐయు యు పార్టీ అల్లెపు పీటర్ జిల్లా కార్యదర్శి.

నిర్మల్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ) గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఇల్లు ఇవ్వకుండా దళారుల సహాయంతో లక్షలకు లక్షలు తీసుకొని డబుల్ బెడ్ రూములు ఇవ్వడం జరిగింది నిర్మల్ ఖానాపూర్ కడెం మండలాల్లో లంచాలు తీసుకుని అధికారులు బ్రోకరు కుమ్మక్కై ఇండ్లను అమ్ముకున్నారు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఆధార్ నెంబర్లతో ప్రతి ఒక్క దొంగను బయటికి లాగి కేసులు నమోదు చేయాలని ఇండ్లను అమ్ముకున్న ఎడల కఠిన శిక్షలు విధించాలని పేదవారికి న్యాయబద్ధంగా ఇండ్ల పంపిణీ జరగాలని సోమవారం రోజు నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కి చెప్పడం జరిగింది తక్షణమే చర్యలు చేపట్టి పేదలకు చెందవలసినవి చెందాలని మానవత్వము లేని మనుషులను మట్టి కనిపించాలని కలెక్టర్ తో మాట్లాడటం జరిగింది లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కార్యదర్శి గణేష్ రవి నిరుపేదలు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో సౌకర్యాలు కల్పించాలి

### - కుంటోళ్ల వెంకటస్వామి

నిర్మల్, జూన్ 10(ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ అయిన టువంటి విజయ. రవి. విశిష్ట మోడల్ పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం లో



ఎంపికైన విద్యార్థినీ విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించాలి స్కూల్ యూనిఫామ్ షూ టై బెల్ట్ నోట్ బుక్స్ టెస్ట్ బుక్స్ స్కూల్ ఫీజు ట్యూషన్ ఫీజు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు అందరికీ ప్రభుత్వమే వీరికి డబ్బులను అందిస్తుంది వీరికి అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ విధంగా ఆదుకోకుండా పక్క దారిన వీరికి సంబంధించిన నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్ తదితర వీరికి సంబంధించిన వస్తువులను అమ్ముకుంటున్నారు ఇటువంటి పద్ధతిని మానుకోవాలని సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. లేనియెడల రాష్ట్ర ముఖ్యమంత్రి కి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కి, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ కు తెలియజేస్తామని తెలంగాణ



రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుచున్నాముఅని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోళ్ల పురుషోత్తం, నాని గైని భోజన, బాక్కూరి రవీందర్ ,పట్టణ అధ్యక్షులు కత్తి నవీన్, ప్రధాన కార్యదర్శి జైల లింగయ్య, జిల్లా కోశాధికారి కోలా గాని రాజు,తలారి సురేందర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశాన్ని అంటుతున్న కూరగాయల ధరలు..

**- ఏమి కొనేటట్టు లేదు ఏమి తినేటట్టు లేదు రాజన్న గుర్తుకొస్తుంది పాట**

**- 12 గంటల పాటు కార్మికులు శ్రమ దోపిడీ చేసుకుంటున్ పరిశ్రమ యజమాన్యాలు .. కూరగాయ ధరలు పెరగడంతో పూట గడవలేని పరిస్థితి ఏర్పడుతుంది కార్మికుల ఆవేదన**

మనోహరాబాద్, జోన్ 10 ( ప్రజా జ్యోతి ) కూరగాయ ధరలు అమ్మాంతన్న ఆకాశాన్ని అంటుతున్నాయి.



సామాన్యులు కూరగాయలు కొనాలంటే జంకుతున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పారిశ్రామిక ప్రాంతం కావడంతో కూలి పని చేసుకునే.సామాన్యులకు కూర కాయలు కొనాలంటే ఆర్థిక పరిస్థితుల్లో పలు పరిశ్రమలలో కార్మికులు గా పని చేసుకుని జీవిస్తున్నారు. రోజంతా కష్టం చేసి కూర కాయల వంటతో తినాల్సిందే. అలాంటి కూరగాయలు అమాంతంగా కూరగాయ ధరలు ఆకాశంలో చుక్కల్లా మారాయి. కిలో టమాట 75 రూపాయలు కిలోమిర్చి 80 రూపాయలు కిలో బెండకాయ 100 రూపాయలకు కూరగాయ ధరలు చేరాయి.దీంతో రైతులు పండించిన పంట తక్కువ ధర కొనుగోలు చేసి మార్కెట్లో వచ్చేసరికి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారనిరైతులు ఆరోపిస్తున్నారు.కూరగాయ ధరలు చూస్తుంటే ఏమి కొనేటట్టు లేదు ఏమి తినేటట్టు లేదు రాజన్న విషయం తెలిసిందే. రోజురోజుకు కూరగాయ ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్యుల పరిస్థితి కూలి చేసి కూడా తినలేని పరిస్థితి ఏర్పడుతుంది.సోమవారం మార్కెట్లో ధరలు కిలో టమాట 100 రూపాయలు, పచ్చిమిర్చి 90 రూపాయలు,బెండకాయ 80 రూపాయలు, ధరలు పలకాయి ఇలా ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.నిత్యం కష్టం చేసి కూరగాయలు కొనాలంటే కళ్ళల్లో కన్నీళ్లు మిగులుతున్నాయని ప్రజా జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలలో పని చేస్తుంటే కార్మికులకు కూలి తక్కువ ఇచ్చి 12



గంటలు పని చేయించుకొని శ్రమ దోపిడి చేస్తుంటే మెదక్ జిల్లాలోనే కరవాయాలని కార్మికులు గోడు వెల్లబోశారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ఏ శాఖ అధికారి ఇప్పటివరకు పరిశ్రమలను రైస్ మిల్లలను తనిఖీ చేసిన దాఖలాలు లేవు. మండలంలో పనిచేసే అధికారులు ఇక్కడ పరిశ్రమ ఇతర రైస్ మిల్లులో పనిచేసే కార్మికులను లెక్కచేయకుండా యజమాన్యాలతో నెలవారి మామూలు అందిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పరిశ్రమల వైపు కార్మికుల వైపు చూస్తే బాగుంటుందని కార్మికులు వాపోతున్నారు.

## సఫిల్ గూడ చెరువు మరమ్మత్తులు,నాలా పూడిక తీత పనులను ప్రారంభించాలి : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, జూన్ 10, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువు మరమ్మత్తు లు, నాలా పూడిక తీత పనుల ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు. సోమవా రం జీహెచ్ ఎంసీ కార్యాల యంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై జీహెచ్ఎంసీ ఇన్ ఛార్జ్ అమ్రపాలి,



డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డికి ఆయన వినతిపత్రం సమర్పించా రు. ప్రధానంగా సఫిల్ గూడ చెరువు సుంద రీకరణ, ఫుట్ పాత్, విద్యుత్ దీపాలు, పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ చెరువు వద్ద నెలకొన్న సమస్యలను పరిశీలించ డానికి ఒక్కసారి మల్కాజి గిరికి రావాలని ఆయన కోరారు. అంతే కాకుండా వర్షాకాలంలో నాలాలు పొంగి, ప్రజలు ఇబ్బంది పడకుండా పూడిక తీత పనులు చెప్పట్టాలని కార్పొరేటర్ కోరారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు నిలిపివేయాలి

### రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు

ఖైరతాబాద్: జూన్ 10 (ప్రజా జ్యోతి) బస్తీలో స్థానికుల్లో రాకపోకలు కొనసాగిస్తున్న ప్రభుత్వ స్థలం ఆక్రమించేందుకు చేస్తున్న కుట్రలను పోలీసులు అడ్డుకున్నారు. ఆక్రమణతో ఇంటికి దారి మూత పడిన పలు కుటుంబాలు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. సోమాజిగూడలోని దుర్గానగర్ కాలనీలో మైసమ్మ ఆలయం ఉంది. స్థానికంగా పలు కుటుంబాలకు ఆలయం పక్కనుంచే వచ్చే పోయే దారి ఉంది. ఆలయంతో పాటు ఈ దారి ప్రభుత్వ స్థలంలో ఉంది. ఆలయం నిర్వహిస్తున్న వ్యక్తి మాదే ఆలయం అన్న కోణంలో అక్కడి ఇతర కుటుంబాలకు ఆటంకం కలిగించేలా



స్థానికులు రాకపోకలకు ఉపయోగించే దారిని మూసివేస్తూ ట్యాంక్ పేరుతో తవ్వకాలు ప్రారంభించాడని మీడియా ముందు స్థానికులు వాపోయారు . ఈ విషయమై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. వర్షాల నేపథ్యంలో తవ్వకాల కారణంగా నీరు చేరి ఆ మార్గంలో రాకపోకలు సాగించే పిల్లలు అందులో పడిపోయి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో అధికారులు వెంటనే చొరవ తీసుకుని తవ్విన గుంతను పూడ్చి తమకు న్యాయం చేయాలని కోరారు.

## జిల్లాలో వందశాతం అక్షరాస్యత లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్(ప్రజాజ్యోతి) : జిల్లాలో వంద శాతం అక్షరాస్యత నిలపడంలో అధికారులు భాగస్వామ్య%శీ% కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభం కానున్న "న్యూ ఇండియా లిటరసీ " కార్యక్రమంపై సమీక్షించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరికి 15 సంవత్సరాల వయసు నిండిన వారి నుండి ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలన్నారు. మెదక్ జిల్లాలో గతంలో ఉన్న అక్షరాస్యత కంటే మెరుగైన అక్షరాస్యత నమోదు చేసి రాష్ట్రంలో అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. దీనికోసం గ్రామస్థాయిలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయాలని, గ్రామ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తికి చదవడం, రాయడం రావాలన్నారు.

**పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి:**

ఈ నెల 12 తారీఖున పాఠశాలలు పున: ప్రారంభంనాటికి పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాలలో అన్ని పనులు పూర్తి చేయాలని, పాఠశాలలో ఉన్న స్టాక్ ను చెక్ చేసుకోవాలని పాడైపోయినటువంటి స్టాక్






లు ఏమైనా ఉంటే తీసేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏక రూప దుస్తులు కుట్టడం పూర్తిచేయాలని ,12 వ తారీకు రోజున పాఠశాల విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ త్వరగా అందించాలన్నారు . పాఠశాలలో త్రాగునీరు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని , అంగన్వాడీలలో కొత్త విద్యార్థులను నమోదు చేసుకోవాలన్నారు. అంగన్వాడి పాఠశాల పూర్తయిన విద్యార్థుల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలన్నారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి రాదా కిషన్ , జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 56 ఫిర్యాదులు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 10 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం



నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసరా పెన్షన్ల కోసం 23,ధరణి సమస్యల పరిష్కారం కొసం 10 దరఖాస్తులతో పాటు మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారం పెట్టుకున్న దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్,ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో ర్యాంకు సాధించిన అక్షయకు కలెక్టర్ అభినందనలు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 10 : జోగులాంబ గద్వాల జిల్లా నుండి నీట్ పరీక్షలో ర్యాంకు సాధించిన కుమారి అక్షయకు జిల్లా కలెక్టర్ అభినందనలు



తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన కుమారి యన్.అక్షయ కు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించి ఎం బి బి ఎస్ సీటుకు అర్హత పొందినందున ఆమెతో పాటు వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.మునుముందు బాగా చదివి విజయాలను సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ జూన్ 10 ( ప్రజా జ్యోతీ బ్యూరో ) సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులను త్వరగ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన



పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి రెవెన్యూ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ,పంచాయతీ రాజ్, స్త్రీ శిశు, సంక్షేమ శాఖ,ఎస్.సి.అభివృద్ధి శాఖ,ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తహాశీల్దార్ లను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ప్రతి రోజు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్ దరఖాస్తుల పురోగతి సమీక్షిస్తారని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్.మోహన్ రావు, డి.అర్. ఓ .కె.వి.వి.రవి కుమార్, జడ్.పి.సి. ఈ. ఓ రాఘవేంద్ర రావు, డి.అర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్10: నారాయణపేట జిల్లా లో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ బాధితుల నుండి 14 ఫిర్యాదులను స్వీకరించారు అవి:భూముల



పంచాయితీ సంబంధించి -08,ఫ్యామిలీ గొడవలు -03, యాక్సిడెంట్ సంబంధించి-01, కులా పంచాయతీ-01, చీటింగ్ కేసు- 01కి మొత్తం 14 ఫిర్యాదులు రావడం జరిగింది. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ,ఎస్సై లకు సూచించారు.భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు.బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని,పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి బీజేపీ

### - పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము

వనపర్తి టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి): రాబోయే ఐదేళ్లలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం వలన తెలంగాణ మరింత అభివృద్ధి జరగబోతుందని, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ



స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ.. భవిష్యత్ లో తెలంగాణాలో బీజేపీ బలపడి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి బాధ్యతలను ఇవ్వటం తెలంగాణ బలోపేతం చేయడానికి నరేంద్ర మోడీ రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందనీ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని వనపర్తి పట్టణ అధ్యక్షుడు నాయకులకు కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు



సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్రమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధ, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి

### - కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి): నియోజకవర్గంలో వివిధ మండలాలలో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల నిధులు మంజూరయ్యాయని అభివృద్ధి పనులు ఆగిపోయాయని పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులతో కలసి సోమవారం కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం 5కోట్లు మొదటివిడత, రెండో విడత 32కోట్లు మంజూరి వున్నాయి వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు, అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50లక్షలు మంజూరు ఉన్నాయనీ వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ, పాలిటెక్నిక్ కళాశాల, నూతన హాస్టల్స్, ప్యాలెస్ ఆధునీకరణ, చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్, అసంపూర్తిగా ఉన్న పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు రోడ్ విస్తరణ, పెబ్బేరు స్టేడియం పనులు, టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెసైడ్ మార్కెట్, 33/11కేవీ మెడికల్ కళాశాలకు కేటాయింపు, పెబ్బేరు పట్టణంలో డ్రైనేజీలు, పోల్స్, రోడ్లవిస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయింపు, పెబ్బేరులో డంపింగ్ యార్డ్ ఏర్పాటు, అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలనీ పలు అభివృద్ధి పనుల వివరాలు కలెక్టర్ కు వివరించారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలన్నీ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సావధానంగా విన్న కలెక్టర్ గతంలో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, జిల్లా అధికార



ప్రతినిధి వాకిటి శ్రీధర్, జడ్పిటిసిలు, పద్మ వెంకటేష్, రఘుపతి రెడ్డి, ఎంపీపీలు, శ్రీధర్ రెడ్డి, సేనాపతి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రేస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్లు పి రమేష్ గౌడ్, లక్మారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం చాలా క్రమ పద్ధతిలో జరుగుతుంది

### - ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

### - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి): ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, వారి యంత్రాంగం చాలా చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి ప్రశంసించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున సోమవారం ఉదయం ఐ.డి ఒ. సి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం చేపట్టారు. ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి అకస్మాత్తుగా హాజరై పరిశీలించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం హైదారాబాద్ లోని ప్రజాభవన్ లో జరిగే రాష్ట్ర ప్రజావాణి విభాగానికి ఇన్చార్జి అయిన ఆయన జిల్లాలో ప్రజావాణి ఏ



విధంగా జరుగుతుందనీ స్వయంగా పరిశీలించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. చాలా సేపటి వరకు కూర్చొని ప్రజల ఫిర్యాదులు ఎలా తీసుకుంటున్నారు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను గమనించారు. వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించి అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, వెబ్ కాన్ఫరెన్స్ లో ఉన్న మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం కంప్యూటర్ లో ఆన్లైన్ చేయడం చూసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. హైదారాబాద్ లో సైతం రేపటి నుండి ఈ పద్ధతిని అనుసరిస్తామని చెప్పారు. తక్షణం పరిష్కరించాల్సిన ఫిర్యాదులను నేరుగా తనకు పంపేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యకు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అదే విధంగా విద్యా, వైద్యం, వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు. పాఠశాలల పునఃప్రారంభం ఘనంగా చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మామిడి ఆకు తోరణాలు, కొబ్బరి మట్టలు కట్టి పండగ వాతావరణం కల్పించాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలలకు అవసరమైన మౌళిక సదుపాయాలు పూర్తి చేయడం జరిగిందని, వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బందిని నియమించడం పై రాష్ట్రస్థాయిలో ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు తన క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా కాలువల పరిశీలన చేయించాలని, ఎక్కడైనా పూడికతీత లేదా మరమ్మతు లాంటివి అవసరం అయితే వాటిని త్వరగా చేయించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు పూర్తి అయ్యాయని, పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఉన్నాయని, నకిలీ విత్తనాలను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నట్లు వివరించారు. అంతకుముందు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. సోమవారం జరిగిన ప్రజావాణి లో మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయని వీటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ల సర్వే

గ్రామస్థాయిలో చేపడుతున్న ఇంటింటి నల్లా కనెక్షన్, సమస్యలపై సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారినీ ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా నాయకులు పర్వతాలు

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 10: సివిల్ సప్లై గోదాముల పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఉదయ్ కుమార్ కి సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పర్వతాలు మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం హమాలీ కార్మికులు చేసుకున్న ఒప్పందం ముగిసిందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త ఒప్పందా పత్రాన్ని త్వర తగతిన చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట హమాలి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు



## ఎల్ ఓసి అందించిన:ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 10: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల పరిధిలోని కుట్కనూర్ గ్రామానికి చెందిన భీమన్న అత్యవసరం కోసం ఆపరేషన్ కొరకు 2, లక్షల రూపాయలు ఎల్ఓసి కాఫీ ని సోమవారం రోజు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వారికి అందజేశాడు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, వెంకటేష్, ఎల్లప్ప, తిప్పన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## ఖాజీపూర్ లో సీసీ రోడ్లుపై మురుగునీరు... దుర్వాసనతో కాలనీవాసుల ఇబ్బంది

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్10: నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో బిసి



కాలనిలో అంతర్గత రహదారులు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి.గ్రామంలోని పలు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీటితోపాటు వర్షము నీరు రోడ్లపైకి వస్తుంది.ప్రజలకు తీవ్ర దుర్వాసన ఎదజలుగుతుంది.ప్రజలు అనరోగ్యానికి గురవుతున్నారు.గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి గ్రామానికి సరిగా రావడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున మండల అధికారులు స్పందించి, గ్రామంలో డ్రైనేజీ సమస్య మరియు సిసి రోడ్లపై నీరును తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్10: నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన





ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో ప్రజా వాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్క రించాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు,మండలాల తహసిల్దార్ లతో వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే జాప్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 10: ఎంతో ప్రతిష్టాత్మక భావించి నిర్వహిస్తున్న ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్



ఆదేశించారు. సోమవారం వచ్చిన ప్రజావాణిలో భాగంగా 14 దరఖాస్తులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు భరోసా కల్పిస్తూ సమస్యల పట్ల క్షుణ్ణంగా విన్నారు. ప్రజావాణిలో 14 దరఖాస్తులు రాగా అందులో తగు న్యాయం గురించి రెండు దరఖాస్తులు భూమి పంచాయతీ 10 దరఖాస్తులు కుటుంబ గొడవల సంబంధించి రెండు దరఖాస్తులు వచ్చాయని అడిషనల్ ఎస్ పి రామేశ్వర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజల ద్వారా వచ్చిన దరఖాస్తులను స్వయంగా తీసుకున్నారు.

## ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి )జూన్ 10: ప్రజావాణి లో భాగంగా వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా



కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ ఉదయ్ కుమార్ తో పాటు దీప్తి కలెక్టర్ కుమార్ దీపక్ సీతారామారావు ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వర తగితిన పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. దరఖాస్తులు పరిష్కరించినప్పుడే ప్రజల నమ్మకం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కి హాజరు కాకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన వివరించారు

# అడుగు పడని రెవెన్యూ డివిజన్

- అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడిగా నోటిఫికేషన్
- ఆరు నెలలైనా ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ పట్టింపు లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఏర్పాటు చేస్తారా??
- డివిజన్ ఏర్పాటు తో ఊపు అందుకోనున్న అభివృద్ధి

ఏటూరు నాగారం, జూన్ 10 (ప్రజా జ్యోతి)
ములుగు జిల్లాలో ములుగు తర్వాత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏటురునాగారం ప్రాంతాన్ని 6మండలాలతో కలిపి రెవెన్యూ సబ్ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభిప్రాయాలు తెలపాలని ప్రభుత్వం కోరింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఆరు నెలలు దాటిన ఇప్పటివరకు కాగితాలకి తప్ప ఒక్క అడుగు కూడా రెవెన్యూ సబ్ డివిజన్ ఏర్పాటు కోసం పడలేదు. అంటే ఎన్నికల ముందు ఓట్లు పడాలనే ఈ ప్రకటన చేసినట్లు కనబడుతోంది. అప్పటి బారాస ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. తర్వాత ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడంతో ఆ ఫైలు మూలకు పడింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఏ టురునాగారం సబ్ రెవెన్యూ సబ్ డివిజన్ ను ఏర్పాటు చేసే విధంగా తర్వాత



కార్యాచరణను ప్రకటించాల్సిన అవసరం ఉన్నది. చతిస్గడ్ వైపు నుంచి అటు ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లాలంటే ఏ టురునాగారం మీదుగా వెళ్లాల్సిందే. ఏటురునాగారం మండల కేంద్రం దాదాపు 6 మండలాలకు రెండు రాష్ట్రాల సరిహద్దులకు కేంద్ర బిందువుగా ఉంది. కనుక రెవెన్యూ సబ్ డివిజన్ చేయడం ద్వారా పరిపాలన వికేంద్రీకరణతో పాటు అభివృద్ధి కూడా చోటు చేసుకునే అవకాశం ఉంది.ప్రస్తుతం ఎన్నికల కోడ్లు కూడా ముగిసినందున రెవెన్యూ సబ్ డివిజన్ ఫైల్ ను మళ్లీ గాడిన పెట్టాల్సిన అవసరం ఉంది. ఆర్డీవో కార్యాలయంలో పని ఉన్నప్పుడు ప్రతిసారి 65 కిలోమీటర్ల దూరంలోని ములుగు వెళ్ళడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా ఎటునాగరంలోనే సబ్ డివిజన్ కార్యాలయం ఉంటే ప్రజలు చాలావరకు ఇబ్బందులను పడకుండా తప్పించవచ్చు. రెవెన్యూ పనులకి కాకుండా కోర్టు కోర్టు పనులు కూడా అక్కడికి వెళ్లకుండా ఇక్కడ తర్వాత కాలంలో ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ఈ ఆరు మండలాల ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న ఇక్కడ పరిష్కరించుకునే అవకాశం ఉ ంటుంది. రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయం ఇక్కడ ఏర్పాటు అయితే దాంతోపాటు రిజిస్ట్రేషన్, కోర్టు లాంటి పనులు కూడా ఇక్కడే చేసుకునే అవకాశం ఉంటుంది. ఎన్నికల ముందు హడావిడిగా ప్రకటించిన రెవెన్యూ డివిజన్ కల సాకారం అయితే స్థానిక ప్రజలకు చాలా మేలు జరుగుతుంది. ప్రస్తుతం ఏటురునాగారం తహసిల్దార్ కార్యాలయం కార్యాలయంకు శాశ్వత భవనం లేకపోవడంతో ఐటిడిఏ భవనాల్లో లలో కాలం నిలదీస్తున్నారు. పాత తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన కొత్త భవనం పనులు పురోగతిలో ఉన్నాయి.ఈ పనులు పూర్తయ్యడానికి మరో రెండు సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. అప్పటివరకు తహసీల్దార్ కార్యాలయం క్వార్టర్స్ లోనే నిర్వహించడం జరుగుతుంది. నూతన తహసిల్దార్ కార్యాలయంలోనే ఆర్డిఓ కార్యాలయం కూడా ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. ఏ టురునాగారం లో రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు కోసం అధికారికంగా పనులు తొందరగా పనులు మొదలు పెడితే త్వరగా పూర్తవుతాయి. ఇప్పటికే ఏటురునాగారంలో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం,అటవీ సబ్ డివిజన్ కార్యాలయం ఉన్నాయి దీంతోపాటు ఐటీడీఏ పీఓ కూడా ఐఏఎస్ అధికారులు చాలా కాలం నుంచి ఇక్కడ ఏజెన్సీ అభివృద్ధి కోసం పని చేస్తున్నారు కానీ రెవెన్యూ సబ్ డివిజన్ లేకపోవడంతో ప్రజలు ములుగు జిల్లా కేంద్రానికి ఖర్చులు పెట్టుకొని వెళ్లాల్సి వస్తోంది. అదే ఇక్కడే సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు అయితే పరిపాలన పరంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉంటారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

తొర్రూరు, జూన్ 10 ( ప్రజా జ్యోతి )
తొర్రూరు మండలం వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఒక జత ఏకరూప దుస్తులను



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సూదగాని మాధవి, ప్రధానోపాధ్యాయురాలు తిరునగరి స్వాతి, వీఏవో రజిత,సహఉపాధ్యాయురాలు హారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిని హత్య చేసిన కొడుకు రిమాండ్,

శాయంపేట జూన్ 10 ప్రజా జ్యోతి :
కన్న తల్లిని చంపి పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన కొడుకు, సోమవారం శాయంపేట పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో పరకాల ఏసిపి కిషోర్ కుమార్, శాయంపేట సీఐ రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ వివరాలను వెల్లడించారు. మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మోతే తిరుపతిరెడ్డి అతను కు ఉన్న ఇంటి స్థలముని 3 లక్షలకు ఇంటిపక్కనే ఉన్న బేతు జయపాల్ రెడ్డి కి పెద్దమనుషుల సమక్షంలో అమ్మడు, ఆ యొక్క భూమిలో చింత చెట్టు ఉండడంతో కొన్న వ్యక్తి శనివారం చింత చెట్టును కొట్టుతుండగా చింత చెట్టును నేను అమ్మ లేదు అంటూ తనతో గొడవ పడుతుండగా తిరుపతిరెడ్డి భార్య అయిన నాగరాణి చూసి తన భర్తని ఇంట్లోకి తీసుకొని వెళ్లగా తిరుపతిరెడ్డి తన భార్యను కొట్టుతుండగా తన తల్లి అయిన మోతే అమృతమ్మ చూసి తన కొడుకును ఆపే ప్రయత్నం చేయగా కోపంలో ఉన్న తిరుపతిరెడ్డి పక్కనే ఉన్న మంచం అడ్డం పట్టెను తీసుకొని అమృతమ్మ తలపై గట్టిగా కొట్టగా తలకి బలమైన గాయమై రక్తస్రావం జరగగా వెంటనే ఏం జిమ్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో తిరుపతి రెడ్డి గోడ పైన పడి చనిపోయింది అంటూ




గ్రామస్తులతో కట్టు కథలు అల్లి పారిపోయాడు, గ్రామస్తులు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా వెంటనే ఎస్ఐ ప్రమోద్ కుమార్ అక్కడికి చేరుకొని అసలు వివరాలు తెలుసుకొని నిందితుని గురించి గాలించగా విషయం తెలుసుకున్న నిందితుడు సోమవారం పోలీస్ స్టేషన్కు వచ్చి లొంగిపోయాడు, అమృతమ్మ కుమార్తె అయిన దూదిపాల రాణి ఫిర్యాదు మేరకు నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందన్నారు.

## నిషేధిత నాటు సారా అమ్ముతున్నా ఆరుగురు మహిళల పై కేసు నమోదు

పర్వతగిరి, జూన్11(ప్రజాజ్యోతి)
మండల కేంద్రంలో సోమవారం రోజు మధ్యాహ్నం ఒకటి గంటకు పర్వతగిరి చౌరస్తా నందు ప్రభుత్వ నిషేధిత నాటు సారాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పర్వతగిరి సీఐ ఇ. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎస్సై జి. వెంకన్న సిబ్బంది తో కలిసి నాటు సారా అమ్ముతున్నటువంటి మైబు నాయక్ తండ నెక్కొండ మండలానికి చెందిన బానోతులక్ష్మి, బాదావత్ పున్నమ్మ, భూక్య వీరమ్మ,బాదావత్ విజయ, భానోతుతారమ్మ, బానోతు రూప్లి , అను



ఆరుగురు మహిళల లను పట్టుకొని వారి వద్ద నుండి 36 లీటర్ల నిషేధిత నాటు సారాయి దీని విలువ రూ 14,400 గలది స్వాధీన పరచుకుని వారిపై కేసు నమోదు చేయనైంది అని పర్వతగిరి ఎస్ ఐ జి. వెంకన్న తెలిపారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

### - ఎం సిపిఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున

హన్మకొండ, జూన్10(ప్రజా జ్యోతి):
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎం సిపిఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం



నాగార్జున ఆధ్వర్యంలో హనుమకొండ నాయాబ్ తహసిల్దార్ రంజీత్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ ఎం సి పి ఐ (యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తహసిల్దార్ కార్యాలయంలో నాయాబ్ తహసిల్దార్ రంజీత్ కు వినతి పత్రం అందించామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలు ఆరోగ్యం, గృహవసతి, నివాస స్థలాలు, పౌష్టిక ఆహారము, నిత్యవసర ధరలు, విద్య, నిరుద్యోగం లాంటి సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు.కాగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసినారు వారు చేసిన వాగ్దానాలను అమలు చేస్తారని తెలంగాణ ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అభివృద్ధిపై చేసిన వాగ్దానాలను అమలు చేసేందుకు చేస్తున్న కృషి ఈ పరిస్థితులలో ఏమాత్రం సరిపోదు అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఇప్పుడు రాజకీయ పరిస్థితులలో చాలా అత్యవసరం అన్నారు. వృద్ధులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రతి మహిళకు 2500 మంజూరు చేయాలని, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే నేరుగా లబ్ధిదారులకు అందించాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేసి రైతులకు రైతుబంధు, కౌలు రైతులకు చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో చేసిన వాగ్దానం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలలో కార్పొరేషన్ స్థాయి విద్య అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేని ప్రైవేట్ విద్యా వ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి, శ్రీనివాస్ రావు, పార్టీ సభ్యులు మట్టెడ మొగిలి,ఉమమహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెచ్ ఎన్ కే మ్యూజిక్ డైరెక్టర్ హనుమకొండ బిక్షపతి జన్మదిన వేడుకలు

హన్మకొండ, జూన్10(ప్రజా జ్యోతి):
హనుమకొండ ములుగు రోడ్డు లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ హన్మకొండ బిక్షపతి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మదినం పెళ్లిరోజు లాంటి శుభకార్యాలకు పార్టీల పేరుతో వేలాది రూపాయలు దుర్వినియోగపరచకుండా వృద్ధాశ్రయంలోని వృద్ధులకు, అనాధాశ్రమంలోని పిల్లలకు, మానసిక వికాస కేంద్రంలోని దివ్యాంగులకు ఒక పూట ఆహారం అందించాలని సూచించారు. తన జన్మదినం సందర్భంగా 50 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్నె రాజు, రాజేందర్, డప్పు శ్రీకాంత్, శివ ,ప్రణయ్,సందీప్, నరేష్, రమేష్ పవర్, కార్తీక్, జలపతి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం,

శాయంపేట జూన్ 10 ప్రజాజ్యోతి:
ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సోమవారం తహసిల్దార్ కి వినతిపత్రం అందించారు .ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఉస్మాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి అన్నారు. రైతులందరికీ ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ,రైతులందరికీ పట్టదారు పాసుబుక్కులు ఇవ్వాలి అన్నారు. చెరువులను కుంటలను కాపాడాలి అర్హులైన పేదలందరికీ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు కట్టించాలి అన్నారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రైవేటు రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలి. ఉద్యోగ ఉపాధి కల్పన చర్యలు తక్షణమే చేపట్టాలి అన్నారు. కనీస వేతనం పెరిగిన ధరలను అనుగుణంగా రోజుకు 1200 రూపాయలు అమలు చేయాలి 16 డిమాండ్లతో కూడిన ప్రజా సమస్యలు రైతాంగ సమస్యలను జోడించి ప్రభుత్వానికి పంపడం జరిగింది అన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని చేయని పక్షంలో ఇటు ప్రజలను రైతులను సమీకరించి ప్రజా ఆందోళన చేపడుతాం అన్నారు. ఈ ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులు పెంట తిరుపతి,అరకిల్ల సదానందం, చిలుకల రాజయ్య, మంద భద్రయ్య,




ముప్పారపు శంకర్, జవాజి నరసయ్య, నాలుక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళ ఫారం కాలుష్యం బారి నుండి రక్షించండి .

### కలెక్టర్ ను అభ్యర్థించిన పన్యానాయక్ తండావాసులు.

రాయపర్తి మండలం జూన్ 10 ప్రజా జ్యోతి.
కోళ్ల ఫారం కాలుష్యం బారి నుండి మమ్మల్ని రక్షించండని



కలెక్టర్ ను కోరిన తండా వాసులు. పన్యానాయక్ తండా గ్రామ పరిధిలో గృహ నివాసాలకు దగ్గరగా నిర్మిస్తున్న భారీ కోళ్ల ఫారాన్ని వెంటనే రద్దు చేయాలని పన్యానాయక్ తండవాసులు ప్రజావాణిలో బాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ప్రవీణ్య కోరడం జరిగింది. కలెక్టర్ దీనికి స్పందించి రాయపర్తి మండల తహసిల్దార్ కోళ్ళ ఫారాన్ని పరిశీలించి వెంటనే సీజ్ చేయండని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి

### - యం సి పి ఐ యు మండల కార్యదర్శి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్

పర్వతగిరి, జూన్ 11(ప్రజాజ్యోతి)
ఎం సిపిఐ యూత్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి పర్వతగిరి మండల తాసిల్దార్ ద్వారా 16 డిమాండ్లతో కూడిన ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యలు జోడించి పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో



ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి. రైతులందరికీ ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ వెంటనే ప్రకటించాలి. రైతులందరికీ పట్టదారు పాసుబుక్కులు వెంటనే జారీ చేయాలి. అదేవిధంగా స్వామినాథన్ కమిషన్ను అమలు చేయాలి. చెరువులను కుంటలను కాపాడాలి అర్హులైన పేదలందరికీ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు కట్టించాలి అన్నారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రైవేటు రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలి. ఉద్యోగ ఉపాధి కల్పన చర్యలు తక్షణమే చేపట్టాలి అన్నారు. కనీస వేతనం పెరిగిన ధరలను అనుగుణంగా రోజుకు 1200 రూపాయలు అమలు చేయాలి 16 డిమాండ్లతో కూడిన ప్రజా సమస్యలు రైతాంగ సమస్యలను జోడించి ప్రభుత్వానికి పంపడం జరిగింది అన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని చేయనిపక్షంలో ఇటు ప్రజలను ఇటు రైతులను సమీకరించి ప్రజా ఆందోళన చేపడుతాం అన్నారు. ఈ ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా అశోక్ సోమిరెడ్డి రవి, గోనె రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నవ తెలంగాణ పుస్తక ప్రదర్శన

తొర్రూరు , జూన్ 10 ( ప్రజా జ్యోతి )
విజ్ఞానం కోసం పుస్తక పఠాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తోరూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సోమవారం అన్నారం రోడ్ లోని ఐకెపి భవనం ముందు నవతెలంగాణ పుస్తక ప్రదర్శనను మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జ్ఞానం అనంతం. పుస్తకాలు సమాజ నిర్మాణాలు, పుస్తకాలు కొత్త ప్రపంచానికి దారులు వేస్తాయి ఎన్ని పుస్తకాలు ఎందరేందర్నో మార్చాయి కేవలం చదవడం ద్వారానే విజ్ఞానం పెరుగుతుందని వారు అన్నారు.



నవతెలంగాణ బుక్ హౌస్ లో అన్ని రకముల పుస్తకములు అందుబాటులో 10శాతం రాయితీతో అందుబాటులో ఉ న్నాయి. వారం రోజులపాటు అన్నారం రోడ్ లో, ఐకెపి భవన్ ముందు ఏర్పాటు చేయడమైంది. అందరూ ఉ పయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లా అశోక్ సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీను, కాంగ్రెస్ నాయకులు బొమ్మనబోయిన వెంకన్న, నల్లపు రాజు, నవతెలంగాణ తొర్రూర్ రిపోర్టర్ తాటికొండ సదాశివుడు, గుండా రాజు, నవతెలంగాణ పబ్లికేషన్ మేనేజర్ బండారి బాబు, అఖిల్, కోటగిరి ఏకాంతం, వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి కాంగ్రెస్ పార్టీ నివాళి

పర్వతగిరి,జూన్11(ప్రజాజ్యోతి)
పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ తండ్రి పరమంపదించగా వారి మృతదేహానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులని పరామర్శించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రబోయిన సాంబరాజు, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కార్యదర్శి కత్తుల శ్రీనివాస్,పర్వతగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, మండల నాయకులు ధోనికి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## సినీ రంగంలో కోదాడ వాసులు రాణించడం అభినందనీయం

- సందేశాత్మక చిత్రాలు నిర్మిస్తున్న రాఘవేంద్ర ఆర్ట్ క్రియేషన్
- నిర్మాతగా,నటునిగా బుడిగం నరేష్ సినీ రంగంలో రాణించాలి
- సర్కార్ లఘు చిత్రం షూటింగ్ క్లాప్ పొ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్ జూన్ 10 ( ప్రజా జ్యోతి)

సందేశాత్మక చిత్రాలతో కోదాడ వాసులు సీని రంగంలో రాణించడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో శ్రీ రాఘవేంద్ర స్వామి ఆర్ట్ క్రియేషన్ బ్యానర్ పై నిర్మాతలు



బుడిగం నరేష్ రుద్దనేని శ్రీనివాస్ లు "సర్కార్ శివ "టైటిల్ తో నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ నుక్లాప్ కొట్టి ప్రారంభించారు. నిర్మాతగా నటునిగా బుడిగం నరేష్ మంచి చిత్రాలతో సినీ రంగంలో పేరు తెచ్చుకోవాలని కోరారు. కోదాడ నుండి సినీ రంగంలో రాణించడానికి కృషి చేస్తున్న నిర్మాతలు దర్శకులు నటులు ఇతర కళాకారులకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.నూతనంగా నిర్మిస్తున్న"సర్కార్ శివ చిత్రం విశేష ప్రేక్షక ఆదరణ పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో దర్శకుడు కాసాని శివ నటీనటులు బుడిగం నరేష్ ,ప్రభాకర్ రావు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి హీరోయిన్ శృతి 108 సైదులు కమతం వెంకటయ్య చిత్రం యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్పీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

కోదాడ టౌన్ జూన్ 10 ( ప్రజా జ్యోతి)

మెప్మా ఆర్పీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆర్పీలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్టియుసీ లో చేరిన సందర్భంగా ఆమె స్పందించి మాట్లాడారు.సమస్యలు తన దృష్టికి తేవాలన్నారు. ఐఎన్టీయూసీ సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య,వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి, స్వామి నాయక్, సైదా నాయక్, సంఘ అధ్యక్షురాలు షేక్ పర్వీన్, ఉపాధ్యక్షురాలు పొక్కుల నాగమణి ,కార్యదర్శి ఎగ్గడి మాధవి ,సహాయ కార్యదర్శి షేక్ హసీన నూరి,కోశాధికారి తేజవత్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 6గ్యారంటీ లను పకడ్బందిగా అమలు చేయాలి.

### పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్

భువనగిరి,జూన్ 10 (ప్రజా జ్యోతి )

బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ,రాష్ట్ర ప్రభుత్వం వారు,తలపెట్టిన 6 గ్యారంటీల పథకాలను లబ్ది దారులకు అందజేయాలనీ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పట్టన అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ



గతంలో ప్రజల నుండి 6గ్యారంటీ ల కు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.కానీ గృహజ్యోతి మరియు, మహాలక్ష్మి పథకాల నిమిత్తం ప్రభుత్వం కొంతమంది అప్లి కేషన్లను మాత్రమే చేయడం జరిగిందని మిగతా అప్లి కేషన్లను వెంటనే ఆన్లైన్ చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అదే విధంగా ఆన్లైన్ కౌంటర్లను, మున్సిపల్ కార్యాలయంలో మరియు, పాత మున్సిపల్ కార్యా లయంలో కౌంటర్లు ఏర్పాటు చేసి ఆన్లైన్ చేసి లబ్ది దారులకు న్యాయం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో , బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ తాడూరు, బిక్షపతి,గుండ బోయిన,సురేష్ యాదవ్ సిరిపంగ,సుభాష్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు,మాదకద్రవ్యాలు దొంగతనాలపై ఉక్కు పాదం మోపండి

## నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చూడండి..

## పోలీస్ ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్...

దేవరకొండ జూన్ 10 ( ప్రజా జ్యోతి)

దేవరకొండ పట్టణంలో వరుస దొంగతనాలతో పాటు మత్తు మాదకద్రవ్యాలు డ్రగ్స్ అమ్ముతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు రావడంతో పాటు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి రావడంతో తన నివాసంలో దేవరకొండ నియోజకవర్గం లో ఉన్న పోలీస్ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ లోని హనుమాన్ నగర్ మరియు ఇతర కాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, పట్టణంలో పట్టపగలే ఇంట్లో యజమాని లేని సమయంలో దొంగతనాలు మరి ఎక్కువగా జరుగుతున్నాయని సమాచారం అందిందని తెలిపారు అలాగే మద్యం మత్తు పానీయాలు డ్రగ్స్ వంటివి కూడా విక్రయిస్తున్నట్లు సమాచారం అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు తెలిపారు. ఇట్టి విషయంలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించి శిక్షలు పడేవిధంగా చూడాలని సూచించారు ప్రజలు ఎలాంటి భయా ఆందోళనకు గురికాకుండా భరోసా కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి గిరిబాబు సిఐ నరసింహులు అన్ని మండలాల ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా చూడండి...

- విద్య వైద్యం విద్యుత్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి
- ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందాలి
- దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జూన్ 10 (ప్రజా జ్యోతి )

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందాలని, మరియు విద్యా, వైద్యం విద్యుత్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేవరకొండ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులను ఆదేశించారు.మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో భాగంగా మండల ఎంపీపీ బిక్కు నాయక్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు మండల ఎంపిటిసిలు తమ మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రశ్నించగా వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలని మండల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా ఉంటేనే మండలాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలని తెలిపారు అదేవిధంగా అన్ని మండలాల్లో విద్య విద్యుత్ వైద్యం సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు ఎరువులు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మరియు ఎంపీపీ పలువురు ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన

నల్లగొండ జూన్ 10(ప్రజాజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన జిల్లా అధికారులను ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికలు, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల అనంతరం తిరిగి ఈ సోమవారం ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల వద్ద నుండి వారి సమస్యల పై దరఖాస్తులను స్వీకరించారు. రెండున్నర నెలల తర్వాత తిరిగి నిర్వహించిన ఈ ప్రజా వాని కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ కు పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు వచ్చి వారి సమస్యలపై జిల్లా కలెక్టర్ కు, అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను స్వీకరిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ కొన్ని ఫిర్యాదులకు అక్కడికక్కడే అధికారులను తన వద్దకు పిలిపించుకొని పరిష్కార మార్గం చేయగా, మరికొన్ని పరిశీలించి ,విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని వెంటనే





పరిష్కరించాలని జాప్యం చేయవద్దని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల స్థాయిలో వచ్చే దరఖాస్తులను సైతం ఇలాగే పరిష్కరించాలని, ఆ విధంగా అన్ని స్థాయిలలో అధికారులు పనిచేయాలని కోరారు. దరఖాస్తుదారులు సమర్పించిన ఫిర్యాదుల పరిష్కారం గురించి ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, పరిష్కారానికి అవకాశం ఉన్న వాటిని పరిష్కరిస్తూ, పరిష్కరించలేని వాటి సమాచారాన్ని సైతం స్పష్టంగా తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణి దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలతో పాటు, విద్య ,ఉద్యోగం, ఉపాధి, భూమి సంబంధిత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, డిఆర్ఓ రాజ్యలక్ష్మి తో పాటు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## యాదాద్రి జిల్లా కలెకర్ హనుమంత్ జెండగె

భువనగిరి,జూన్ 10 (ప్రజాజ్యోతి)

సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి 40 ఫిర్యాదులను స్వీకరిం చారు.ఇందులోరెవెన్యూ శాఖ30,మున్సిపాల్ శాఖ 5,విద్యాశాఖ 3,పోలీసు కార్మిక శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ప్రజా వాణిలో వచ్చే ప్రతి దరఖా స్తును పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, అమ్మ ఆదర్శ పాఠశాలలకు చెందిన మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



ఎం.ఏ. కృష్ణన్,జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి,శోభారాణి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ పరిపా లనాధికారి జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ,విజ్ఞప్తి ని స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

## గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకాల ఏర్పాటు ఆన్లైన్ సేవలు తిరిగి ప్రారంభం

## ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరిన పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్

భువనగిరి,జూన్ 10 (ప్రజాజ్యోతి)

సోమవారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,వారు తలపెట్టిన 6 గ్యారెంటీల పథకానికి సంబంధించి అప్లికేషన్లను ఆన్లైన్ చేయవలసిందిగా కమిషనర్,కి విజ్ఞప్తి చేయగానే వెంటనే స్పందించి ఉన్నతా ధికారులతో మాట్లాడి మధ్యాహ్నం,వరకు మున్సిపల్ కార్యాలయంలో ఆన్లైన్ కౌంటర్ లు ఏర్పాటు చేసారని అన్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ మాట్లాడుతూ గృహజ్యోతి లో భాగంగా,ప్రతి నెల 200 యూనిట్ల,లోపు విద్యుత్ వాడుకునే వారికి మరియు మహాలక్ష్మి,పథకంలో భాగంగా 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని గతంలో ఆన్లైన్ కానీ ప్రజలు,దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు,పత్రాన్ని తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఆన్లైన్ చేసుకోవాలని అన్నారు.ఒకవేళ అధికారులు స్పందించకపోతే బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఫిర్యాదు చేయాలనీ మేము ప్రజలకు అండగా ఉండి పోరా డుతామణి ఎవ్వరు కూడ అధైర్య పడకూడదని అన్నారు.



## మునుగోడు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని రాజగోపాల్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నేతలు

మునుగోడు జూన్10 (ప్రజాజ్యోతి): మునుగోడు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని మండల నాయకులు మునుగోడు



శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన కాంగ్రెస్ నేతలు. భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్లమెంట్ ఘన విజయం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి అదేవిధంగా మునుగోడు పట్టణానికి అధిక నిధులు మంజూరు చేసీ మునుగోడును తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని హంగులున్న నియోజకవర్గ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ ఎండి అన్వర్ లు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ రేసులో మునుగోడు పి ఎస్ సి ఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు జూన్ 10(ప్రజా జ్యోతి): నల్లగొండ డిసిసిబి చైర్మన్ రేసులో మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి. ప్రస్తుత చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పై మెజార్టీ సభ్యులు 14 మందితో అవిశ్వాస తీర్మానానికి నోటీసులు అందించిన డైరెక్టర్లు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీస్సులతో చైర్మన్ రేస్ లో నిలిచిన శ్రీనివాస్ రెడ్డి. ఈ విషయం తెలిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మరియు మునుగోడు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నమ్ముకున్న నాయకుడికి, తాను పనిచేస్తున్న పార్టీ అభివృద్ధికి విధేయుడుగా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డికి చైర్మన్ పదవి వరించనున్నదని పలువురు కాంగ్రెస్ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.త్వరలో చైర్మన్ పదవి దక్కించుకోనున్న కుంభం శ్రీనివాస్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# తల్లిదండ్రులను విస్మరించొద్దు

– క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది – ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్






**ఎల్లారెడ్డి జూలై 10 (ప్రజా జ్యోతి)** యువత తల్లిదండ్రులను విస్మరించవద్దని తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ అన్నారు. సుమారం శివానగర్ గ్రామ శివారులో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆయన మాట్లాడుతూ.. యువతలో క్రీడ నైపుణ్యం పెంపొందించేందుకు కురుమ సాయిబాబా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని సూచించారు. యువత మంచి మార్గంలో నడిచి అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. చదువుతోపాటు ఆటల్లో సైతం రన్నించాలని అన్నారు ఇంత పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్న కురుమ సాయిబాబాను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. క్రికెట్ పోటీలను తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రికెట్ పోటీలో మొదటి బహుమతి రూ.11, 111వేలు, ద్వితీయ బహుమతి 7, 777 వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నీలో సుమారు 50 జట్లు పైగా నియోజకవర్గం నుంచి వచ్చాయన్నారు. ఈ టోర్నమెంట్ జూలై 15 వరకు పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మండల అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, శంకర్ గౌడ్, గణేశ్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ



**కామారెడ్డిజిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బో హెర్డ్ లోని సోమవారం వైకుంఠధామాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి, పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. వీధి దీపాలు, నీటి సమస్య, తొందర్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలోని, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏఈ.శంకర్, ఎస్సై. రవీందర్, ఇన్చార్జ్ ఎస్సై. పర్వేజ్, ఎఫ్ బి ఓ. శ్యామ్, మరియు, వైకుంఠధామం కమిటీ మెంబర్స్, రామచందర్ రెడ్డి, రాజు, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, చాట్ల రాజేశ్వర్, పాత శివ కృష్ణమూర్తి, అన్వర్ హైమత్, కోయల్కర్ కన్నయ్య,ప్రసన్న, చాట్ల వంశీకృష్ణ, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

– అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లోక సభ ఎన్నికలు ముగిసిన అనంతరం సోమవారం ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ డిఓ చందర్, కలెక్టరేట్ ఏ.ఓ.లతో కలిసి ప్రజల నుండి 50 వినతులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ 33,వ్యవసాయం 5, సివిల్ సప్లై 2, మునిసిపల్ 04, సర్వే ల్యాండ్2, విద్యాశాఖ1, గ్రామ పంచాయతి 02, గిరిజన సంక్షేమ శాఖ కు ఒకటి చొప్పున వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో తమ సమస్యలు చెబితే వెంటనే పరిష్కారమవుతాయని దృఢనమ్మకంతో ఎంతో బాధ, ఆవేదనతో వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదీదారులు వస్తారని, వారిని ఆప్యాయతతో పలకరించి సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిపెట్టారని అన్నారు. ఇక్కడ పరిష్కారం కాకపోతే ప్రజాభవన్ కు వెళుతున్నారని, ఆ పరిస్థితులకు దారితీయకుండా ఫిర్యాదీదారుల వినతులను సమగ్రంగా పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో నిర్వహించే ప్రజావాణిలో జిల్లాకు సంబంధించి 391 వినతులు అందగా ముఖమంత్రి (సీఎం ఓ) కార్యాలయం నుండి అట్టి వినతులను జిల్లాకు పంపారని అన్నారు. వాటిని సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రత్యేకశ్రద్ధతో పరిశీలించి పరిష్కరించాలన్నారు. దరఖాస్తు తిరస్కరణ లేదా పరిష్కరించక పోవడానికి సాహేతుకమైన కారణాలుంటే ఫిర్యాదీదారుకు సకాలంలో తెలపాలని, ఎట్టి పరిస్థితులలో తమ వద్ద అనవసరంగా పెండింగ్ లో పెట్టుకోరాదని స్పష్టం చేశారు. పరిష్కరించిన వినతులను prajavanis-no@gmail.comలో వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు రాజారామ్, రాజు, దయానంద్, వరదా రెడ్డి, భాగ్యలక్ష్మి, శ్రీధర్, శ్రీనివాస్, బావయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను ల్యాబ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్

– జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** కామారెడ్డి మెడికల్ కళాశాలను సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ల్యాబ్లను పరిశీలించారు. గ్రంథాలయం ను సందర్శించి పుస్తకాలు కొరత ఉందని అధికారులు తెలపడంతో కావలసిన పుస్తకాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కళాశాలలో తాగు నీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు.తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని తెలిపారు. మెడికల్ కళాశాల ఆవరణలోఉద్యానవనం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఉద్యానవనంలో ఔషధ మొక్కలు నాటాలని అధికారులను కోరారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సుజాత, అధ్యాపకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఏకరూప దుస్తులు అందజేత

– అందజేసిన ఎంపీపీ, జడ్పీటీసీ




**నాగిరెడ్డిపేట్ జూన్ 10(ప్రజా జ్యోతి)** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను మండల సమాఖ్య ఆధ్వర్యంలో కుట్టి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేసినట్లు ఏపీఎం జగదీష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా పాఠశాలకు చెందిన విద్యార్థులకు నాగిరెడ్డిపేట మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి కుట్టు మిషన్ల ద్వారా కుట్టిన వివిధ గ్రామాల పాఠశాల పిల్లలకు సంబంధించిన యూనిఫామ్ లను సోమవారం మండల జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మరియు ఎంపీపీ వినీత దుర్గారెడ్డి చేతుల మీదుగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల పంపిణీ చేసి ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు .ఇందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు సంబంధించి 224 ఏకరూప దుస్తులను పాఠశాల ప్రిన్సిపాల్ వీణకు అందజేశారు.అనంతరం ఇటీవలే నూతన ఎంపీపీగా భాధ్యతలు స్వీకరించిన వినీత దుర్గారెడ్డిని మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్బన్న, ఏపీఎం జగదీష్ కుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు శాంత, సీసీలు దత్తు,నారాయణ,రమేష్,శ్రీనివాస్ రెడ్డి సుజాత, అకౌంటెంట్ రాజు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



**నాగిరెడ్డిపేట్ జూన్ 10(ప్రజా జ్యోతి)** మండలంలోని తాండూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ భయ్యాగారి అభిలాష్ శర్మ బృందం ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,యజ్ఞం తదితర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఎల్లారెడ్డి మాజీ శాసన సభ్యులు దివంగత నేత ఏర్వ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఆలయ పునర్నిర్మాణం జరిగింది గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఏర్వ విజయ భాస్కర్ రెడ్డి, నందీశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జంతువుల రక్షణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

– జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** కామారెడ్డి మండలం రామేశ్వర్ పల్లిలో జంతువుల రక్షణ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. కామారెడ్డి మున్సిపల్ ఆధ్వర్యంలో జంతువులకు రక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుక్కలకు ఇక్కడ శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు అధికారులు తెలిపారు. కుక్కల బారీ నుంచి ప్రజలను రక్షించడానికి జంతువుల రక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సింహరావ్, అధికారులు సంజయ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో రిపుల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**జూన్ 10 బిచ్కుంద ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని రిపుల్స్ పాఠశాల విద్యార్థులు వివిధ రంగాలలో నైపుణ్యాన్ని కనబరుస్తున్నారని పాఠశాల కరస్పాండెంట్ అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన కొట్టే హర్షిత %ణ/శీ% హన్మండ్లు అనే విద్యార్థి ని టీఎస్ పాలీసెట్లో 340 ర్యాంకు సాధించడం మా పాఠశాలకే కాకుండా వారి తల్లిదండ్రులకు కూడా ఎంతో గర్వకారణమని ఇది కేవలం ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమైందని ఆయన అన్నారు

## మైనర్లే ట్రాక్టర్ డ్రైవర్లు? ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరు?



**జూన్ 10 బిచ్కుంద ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో రోడ్డు రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారా అనే సందేహం కలుగుతోంది. మైనర్లు రోడ్లపై అధిక స్పీడుతో ట్రాక్టర్లు నడుపుతున్నా చూసీచూడనట్లుగా ఆయా శాఖల అధికారులు వ్యవహరిస్తున్నారు. దీంతో నిత్యం ఎదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. కళ్ల ముందే ఎన్ని ప్రమాదాలు జరిగినా పట్టించుకోరా..? తనిఖీలు చేస్తే మైనర్లు పట్టుబడరా ? అనే సందేహాలు ప్రజల్లో కలుగుతున్నాయి. మైనర్లు ట్రాక్టర్లు నడపడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. కామారెడ్డిజిల్లాలో బిచ్కుంద లోనే అధికంగా మైనర్లే ట్రాక్టర్ డ్రైవర్లుగా వాహనాలు నడుపుతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో మైనర్లే ఇసుక, మొరం ట్రాక్టర్లు నడుపుతుండడం గమనార్హం. బిచ్కుంద మండల లో మంజీరా పరివాహక ప్రాంతం నుండి వారంలో మూడు, నాలుగు రోజులు కచ్చితంగా ఇసుక ట్రాక్టర్లను మైనర్లు తోలుతున్నారు. మండల కేంద్రంలో అధిక స్పీడుతో నడపడం రోడ్డు భద్రత, డ్రైవింగ్ పై అవగాహన లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటువంటి వారిని ప్రోత్సహిస్తే స్థానికుల ప్రాణాలకే ప్రమాదమని స్థానికులు వాపోతున్నారు. బిచ్కుంద మండలంలోని మంజీరా నది నుంచి వారంలో రెండు రోజులు ఇసుక పర్మిట్లు ఇస్తారు. ఇసుక ట్రాక్టర్లు నడిపే వారు మైనర్లా..? మేజర్లా..? అని చూడడం లేదు. ఇది చూడాల్సిన ఆర్టీఏ అధికారులు బిచ్కుంద మండలంపై దృష్టి సారించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మైనర్లు ఇసుక ట్రాక్టర్లు నడపకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే మండలవ్యాప్తంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి కట్టడి చేయాలని కోరారు.

## కుళాయిల సమగ్ర సర్వేను పంచాయతీ కార్యదర్శులు సజావుగా చేపట్టాలి






**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** గ్రామపంచాయతీలో కుళాయిల సమగ్ర సర్వే ను పంచాయతీ కార్యదర్శులు సజావుగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ రేట్లు సోమవారం పంచాయతీ కార్యదర్శులకు మిషన్ భగీరథ నీరు అందే సమగ్ర వివరాలను సేకరించే విధానంపై శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి సర్వే వివరాలు సేకరించి వివరాలను మొబైల్ యాప్ లో నిక్షిప్తం చేయాలని చెప్పారు. సమగ్ర వివరాలను తర్వాత ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు. మిషన్ భగీరథ పథకంలో ఏర్పాటు చేసిన ఇంటింటా తాగునీటి పరిస్థితిపై సమగ్ర సర్వే చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా వస్తుందా, నల్ల కనెక్షన్ ఉందా, ఆ కుటుంబానికి నీరు సరిపోతుందా, కొత్త గృహాలకు తాగునీటి సదుపాయం ఉంది. లేనిది వంటి విషయాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఇంటింటా సమగ్ర సర్వేను నిర్వహిస్తుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను తెలుసుకునేందుకు కృషి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకోవడానికి పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి, ఉపాధి హామీ సిబ్బందిని సర్వేలో భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు. నల్లాల సమాచారాన్ని ప్రత్యేకంగా భగీరథ మొబైల్ యాప్ లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఆయా గృహాలకు వెళ్లిన సిబ్బంది యజమాని, కుటుంబ సభ్యుల వివరాలు, సెల్ ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ నమోదు చేసుకోవాలని చెప్పారు. లబ్ధిదారుడితో కలిపి ఇంటి ఫోటో, కుళాయిల ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. గ్రామాల వారిగా సేకరించిన సమాచారం మండలాలకు, ఆ తర్వాత జిల్లాకు చేరుతుందని వెల్లడించారు. వివరాలు మొత్తం క్రోడీకరించిన తర్వాత అన్ని ఇళ్లలోని కుళాయిలకు నీటి సరఫరా ఏ విధంగా చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు తప్పవు




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు తప్పవని ఈ క్రమంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 7 నెలలు గడిచిన ఎన్నికల ముందు ఇచ్చిన ముఖ్యమైన హామీలను అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలను నాటడానికి ప్రయత్నిస్తుండగా ఇప్పటివరకు రైతులకు అవసరమైన విత్తనాలను ఎరువులను సరఫరా చేయకుండా పరోక్షంగా నకిలీ విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ ను ప్రోత్సహిస్తున్నట్లు కనబడుతున్నదన్నారు. మరోవైపు పంటల పెట్టుబడి కోసం రుణాల ప్రక్రియ సైతం ప్రారంభించలేదని, రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 తర్వాత చేస్తామని అనడంతో బ్యాంకర్లు తక్షణమే రైతులకు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని అన్నారు. కౌలు రైతులను నేటికీ గుర్తించకుండా తాత్సారం చేయడం తగదన్నారు పంట పండించే ప్రతి రైతుకు పంట రుణం, ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలను ఎకౌంట్లో జమ చేయాలన్నారు. ఆక్రమణకు గురైన చెరువు శిఖం వివిధ రకాల ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పెంచాలన్నారు. ఇప్పటికే పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలివ్వాలని కోరారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో నైన ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడిని అరికట్టి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, నిబంధనల విరుద్ధంగా వ్యవహరించే ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలను నిర్మిస్తామని తద్వారా గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, సదానందం, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్(ప్రజాజ్యోతి): ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన 91 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులని త్వరిత గతిన



పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. భూ సమస్యలు- 30, పెన్షన్ -10, డబుల్ బెడ్ రూమ్ -3, ఉద్యోగం -2,ఇతర -46 , మొత్తం 91దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన ఆవుల రాజిరెడ్డి, సుహాసిని రెడ్డి

కౌడిపల్లి(ప్రజాజ్యోతి), జూన్ 10: మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల కిష్టయ్య కూతురు గొల్ల మౌనిక 25 సం,, ఆదివారం మృతి





చెందింది మౌనిక అంత్యక్రియలు సోమవారం లింగంపల్లిలో నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, హాజరై కిష్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .కుటుంబానికి అండగా ఉ ంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరహరి, కిషన్ గౌడ్ ,రమేష్ గౌడ్ ,మాణిక్య రెడ్డి రమేష్, పరంలాల్ తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ లేక అవస్థలు పడుతున్న తాండవాసులు..

### – సిసి రోడ్లు వేశారు.. డ్రైనేజీ మరిచారు

శివ్వంపేట, ప్రజాజ్యోతి: డ్రైనేజీ లు (మోరీలు) లేక ఇంట్లో వాడుకున్న నీరు వాకిళ్లలోకి చేరి దోమలకు నివాసాలుగా మారుతున్న పట్టించుకోని అధికారులు శివ్వంపేట మండలం నవాబుపేట గ్రామపంచాయతీకి చెందిన రాములు తాండాలో సిసి రోడ్లు వేసేటప్పుడు డ్రైనేజీలు నిర్మించకపోవడంతో ఇండ్లలో వాడుకుంటున్న నీరు వాకిళ్లలోకి చేరి దోమలకు నివాసాలుగా మారుతున్నాయి అని తరచూ తండావాసులు అనారోగ్యం బారిన పడుతున్నారని ఇకనైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తండలోని యువకులు కోరుతున్నారు,



## మధుర జ్ఞాపకాలతో మురిసిన పూర్వ విద్యార్థులు

శివ్వంపేట ప్రజాజ్యోతి: శివ్వంపేట మండలం గోమారంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు గోమారంలోని ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకుని కలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా ఆడి పాడారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు జగన్నాథం సార్,రాఘవులు సార్, శివకుమార్ సార్,లక్ష్మీనారాయణ, ఇంద్ర మేడం లను ఘనంగా విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కందికొండ అశోక్,వెంకటేష్, జనార్దన్ రెడ్డి,ఆంజనేయులు, భాస్కర్,శ్రీనివాస్,సురేందర్ యాదవ్,కలీం,నాగరాణి, అనిత,జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.



## నిమ్జ్ పరిధిలోని భూమి లేని కూలీలకు పునరావాసం కల్పించిన తరుతానే భూములను స్వాధీనం చేసుకోవాలి

### హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి.

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ డిమాండ్..

జహీరాబాద్, జూన్ 10( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలోని నిమ్జ్ కార్యాలయం ముందు,ఎల్గోయి, ముంగి తండా, ముంగి గ్రామాలకు చెందిన కూలీలు ధర్నా చేసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక



సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ మాట్లాడుతూ కూలీలకు ఉన్న 2013 చట్టంలోని హక్కులు మరియు 2016లో హై కోర్టు ఆదేశాల ప్రకారం భూమి లేని కూలీలకు పునరావాసం కలిపించాలని డిమాండ్ చేసినారు. రెవెన్యూ మరియు నిమ్జ్ అధికారులు భూములను స్వాధీనం చేసుకొంటామని, పంటలు వేయారదని, అంటున్నారని ఇది సరైన విధానం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2013 చట్టం లో వ్యవసాయ కూలీలకు, ఇతరులకు కల్పించిన హక్కులను అమలు చేయాలని కొరినారు. అధికారులు ఏమి అమలు చేయకుండా భూములను స్వాధీనం



చేసుకోరదని, హై కోర్టు ఆదేశాలను అమలు చేయాలని కొరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కె.లక్మాన్, యం. శంకర్, సంజీవులు, పాండు, నర్సిములు, షెకెర్,సుజాత, రేకమ్మ, సత్యమ్మ, నిలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రయం అండ్ హోప్ వారి ఉచిత ఆరోగ్య శిబిరం

సిద్దిపేట(తోగుట) ప్రజాజ్యోతి : తొగుట మండలం గుడికందుల గ్రామంలో హైదరాబాద్ ఆశ్రయం అండ్ హోప్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.గ్రామంలో పలు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు దంత పరీక్షలు, ఎక్స్ రే ఇ.సీ.జీ పరీక్షలు చేసి వారికున్న రోగ సమస్యలను గుర్తించి మాత్రలు అందించారు

అనంతరం వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికమైన ఆహారం తీసుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వైద్యుల తెలిపారు..వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే మందులను తీసుకోవాలని పలు సూచనలు చేశారు దీర్ఘకాలిక రోగాలు ఉంటే తక్షణమే వైద్యులను సంప్రదించలాన్నారు.పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమం అండ్ హాప్ వారు మా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమని తెలిపారు. ఆధునిక కాలంలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోవద్దు అని తెలిపారు.ఈ ఉచిత క్యాంపుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు హాజరై వైద్య పరీక్షలు చేసుకున్నారని తెలిపారు.ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైర గౌడ్ మాట్లాడుతూ గతంలో ఆశ్రయం అండ్ హోప్ వారు ఉచిత వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు గ్రామాల్లో పూర్తి స్థాయి ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్న ఆశ్రయం అండ్ హోప్ వారికి మరియు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు బైర గౌడ్.ఆరోగ్య పరికరలను తీసుకుచ్చి అన్ని పరీక్షలు అందించారని వారు కొనియాడారు.గ్రామంలో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యనికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు అన్నారు.ఈ



కార్యక్రమంలో ఆశ్రయం అండ్ హోప్ సిబ్బంది, పాస్టర్స్, వైద్యులు, మాజీ సర్పంచ్ గంగనిగళ్ళ మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో శ్రీనివాస్ సేవలు మరువలేనివి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్

చేర్యాల : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం తన సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేయడంలో మేరిండ్ల శ్రీనివాస్ గౌడ్ (44) కీలకపాత్ర పోషించాడని ఆయన మృతి ఉద్యమానికి తీరనిలోటని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ అన్నారు. సోమవారం ముస్త్యాల గ్రామంలోని మేరిండ్ల శ్రీనివాస్ మృతదేహం పై పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లు గీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు సాధన కోసం, చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం చేసిన ఉద్యమంలో తన సోషల్ మీడియా ద్వారా చేర్యాల ప్రాంత ప్రజలను చైతన్యం చేసి రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన సేవలు మరువలేనివని ఆయన పోరాట స్ఫూర్తితో రెవెన్యూ ఆడివిజన్ సాధన కోసం కృషి చేస్తామన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, ఏఐటీయూసీ మండల నాయకుడు అమరగొండ మల్లేష్, రాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవే ఎల్లాగౌడ్ ట్రస్ట్ ధ్యేయం

### – అంగన్‌వాడీ కేంద్రాలకు ప్యాన్లు అందజేత – ట్రస్ట్ చైర్మన్ రంగ వెంకట్ గౌడ్

జగదేవపూర్, (ప్రజాజ్యోతి): గ్రామంలో ప్రజా సేవ చేయడమే ఎల్లాగౌడ్ ట్రస్ట్ ధ్యేయమని ఎల్లాగౌడ్





ట్రస్ట్ చైర్మన్ రంగ వెంకట్ గౌడ్ అన్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు నాలుగు సీలింగ్ ఫ్యాన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి రంగ ఎల్లాగౌడ్ జ్ఞాపకార్థంగా ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ ద్వారా గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటికీ వివిధ సేవ కార్యక్రమాలు చేశానని, రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు కళ, కనకమ్మ మాట్లాడుతూ అడగానే స్పందించి సీలింగ్ ఫ్యాన్ లు అందించడం అభినందనీయమన్నారు. పిల్లలకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలుగుతుందని చెప్పారు. వెంకట్ గౌడ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు నర్సింలు గౌడ్, దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గిరిధర్ రావు, వెంకటేశం, దుర్గ ప్రసాద్, సత్యం, కరుణకర్, ఆయాలు పాల్గొన్నారు.

## చేరియాల మండలంలో మల్లన్న గెలుపు సంబరాలు

చేర్యాల (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించినందుకు అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి జనగామ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి అఖిల్ పాషా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో అఖిల్ పాషాను కాంగ్రెస్, సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, పట్టభద్రుల పక్షాన గత కొన్ని సంవత్సరాలుగా తీన్మార్ మల్లన్న పోరాటం చేస్తూ కేసీఆర్ 10 సంవత్సరాల నిరంకుశ అరాచక పాలనను ఎప్పటికప్పుడు ఉద్యమ రూపంలో, సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యం చేసి బీఆర్ఎస్ అవినీతి అక్రమాల చిట్టాను బయటపెట్టి, నియంత కెసిఆర్ పాలనకు చరమగీతం పాడి, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు రావడంలో తీన్మార్ మల్లన్న కీలక పాత్ర పోషించారని తెలిపారు. తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్, సిపిఐ కార్యకర్తలకు, పట్టభద్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆడెపు నరేందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు దాసరి శ్రీకాంత్, ఉట్లపల్లి శ్రీనివాస్, ఈరి భూమయ్య, బందెల మహిపాల్ రెడ్డి, సనది భాస్కర్, ఎండి జహురుద్దీన్, పుట్ల మహేందర్ రెడ్డి, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, బంగారు ప్రేమ్



కుమార్, నంగి కనకయ్య, ఎగుర్ల ఎల్లయ్య, పోతగంటి ప్రసాద్, అంబాల రాములు, పల్లపు బాబు, చింతల వెంకట్, బండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: సిద్దిపేట పట్టణం లోని క అంబేద్కర్ నగర్ చౌరస్తా దగ్గర స్పీడ్ బ్రేకర్స్ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని సోమవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం పార్టీ నాయకులు కొండం సంజీవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ చౌరస్తా లో 5 వార్డుల ప్రజలు రాకపోలు జరుపుతారు.అని సిద్దిపేట నుండి వేములవాడ, కరీంనగర్, పెద్దపల్లి వంటి పలు జిల్లాల కు బస్సులు వాహనాలు కూడా అంబేద్కర్ నగర్ చౌరస్తా నుండి వెళ్లడం జరుగుతుంది. అన్నారు రద్దీ ని దృష్టిలో పెట్టుకొని గౌరవ సిద్దిపేట ఆర్ %డ%బీ మున్సిపల్ అధికారులు సమస్యని పరిష్కరించాలి అన్నారు



## మెదక్ ఎంపీగా గెలుపొందిన రఘునందన్ రావు గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి మండల సోషల్ మీడియా అధ్యక్షులు అరికెల బాలకృష్ణ

రాయపోల్ జూన్10 (ప్రజా జ్యోతి) : మెదక్ ఎంపీగా మాధవ నేని రఘునందన్ రావు గెలుపు పట్ల బీజేపీ మండల సోషల్ మీడియా అధ్యక్షులు అరికెల బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను చిత్తు చేసి మెదక్ ఖిల్లా పై బీజేపీ జెండా ను ఎగురవేసామని తెలిపారు. వాడింది గులాబీ వికసించింది కమలం అన్నారు. పార్టీ కోసం పార్టీ శ్రేణుల కోసం పార్టీ నాయకత్వ అడుగుజాడల్లో నడుస్తున్న మాధవనేని రఘునందన్ రావు ను గెలిపించడం పట్ల మెదక్ పార్లమెంట్ ప్రజలకు అరికెల బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం ఎంపీగా మాధవనేని రఘునందన్ రావు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తాడని అన్నారు. దేశ భవిష్యత్ తీర్చిదిద్దే మోడీ నాయకత్వంలో మన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పలుపంచుకుంటారని అన్నారు. దేశ ప్రజల రక్షణ కే బిజెపి కవచంలా ఉందన్నారు. ఎంపీ మాధవనేని రఘునందన్ రావు నాయకత్వంలో మన మెదక్ పార్లమెంటు నియోజక వర్గాన్ని రఘునందన్ రావు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని అన్నారు .



## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

చిన్నకోడూర్ ,జూన్ 10 ( ప్రజా జ్యోతి): 2023 -2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన చిన్నకోడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉమ్మడి మెదక్





జిల్లాలో కాదు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాల. మొత్తం విద్యార్థులు 56 మంది. పది జీపీఏతో విద్యార్థులు అదరగొట్టారు. 11 మంది విద్యార్థులు 9.8 ..9.7 మధ్య గ్రేడింగ్ సాధించారు. జిల్లాలలోని 980పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలకు227 జెడ్పిహెచ్ఎస్.113 యుపిఎస్ లు.638 ప్రాథమిక పాఠశాలలు.22 కేజీబీవీ.14 టీఎస్ ఎంఎస్ లు.32 ఎస్సీ ఎస్టీ బీసీ రెసిడెన్సియల్ స్కూల్ ఉన్నాయి. మరో 78 జీరో ఎన్ రోల్ స్కూల్ ప్రస్తుతం మూతపడ్డాయి..ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు పి.లక్ష్మయ్య మాట్లాడుతూ సీఎం ను మా విద్యార్థులు కలవడం చాలా సంతోషకరంగా ఉందా అని అన్నారు.ప్రతి ఒక్క టీచర్ తమ వంతు కర్తవ్యం గా మాపిల్లలు అనే భావనతోనే వ్యవహరిస్తుంటారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు తల్లితండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

మర్కూక్ జూన్ 10(ప్రజాజ్యోతి ) కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న నాయి బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం సమక్షమ పథకాలు అందించి ఆదుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు.. లిఔషలలిమంగలి లిస్వామి తమ్ముడు రాజు అన్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం



పాతూరు గ్రామంలో సోమవారం రోజున ఒక సమీక్షంలో ఆయన మాట్లాడారు రెక్కాడితే గాని డొక్కాడని నాయి బ్రాహ్మణులు కులవృత్తులను నమ్ముకొని త్రీవ ఆర్థిక ఇబ్బందులతో సతమతం కావడం జరుగుతుందన్నారు నాయి బ్రాహ్మణ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి ప్రభుత్వం సబ్సిడీపై సెలూన్ షాపులకు లోనే తో పాటు రుణాన్ని అందించి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## క్రీడలు మానసిక ఉల్లాసము -శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

### -ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు

మార్కూక్ జూన్ 10(ప్రజాజ్యోతి ) క్రీడలు మానసిక ఉల్లాసమే కాకుండా శరీర దృఢత్వాన్ని కూడా పెంపొందిస్తాయని మర్కుక్ మండల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు అన్నారు. ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఉమ్మడి జగదేవపూర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు జెర్సీని అందించారు. లీగ్ లో మొదట తలపడిన ఎర్రవల్లి మరియు శివారు వెంకటాపూర్ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా స్వేరోస్ నెట్వర్క్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్ని కృష్ణ గారు... మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ డైరెక్టర్ ఎస్పీ పరశురామ్ సీనియర్ క్రీడాకారులు ప్రభాకర్ శేఖర్ కర్ణాకర్ రాజు శ్రీకాంత్ నవీన్ గౌతమ్ క్రీడాకారులు ఉన్నారు.



## దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

### పట్టించుకోని అధికారులు

బషీరాబాద్ జూన్ 10 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం జీవన్గి టు బషీరాబాద్ పోచమ్మ గుడి దగ్గరలో డాంబర్ రోడ్డుకుఇరువై పులా , స్టేషన్ వెనకాల వైన్ షాప్ ముందు రోడ్డు ఇరువైపులా ప్రాంతంలో కోడి, మేక, మాంసం వ్యర్థ పదార్థాలు



విచ్చలవిడిగా పాడేయడంతో రోజు నిత్యం జీవన్గి టు బషీరాబాద్, తాండూర్ టు బషీరాబాద్, తిరిగే ప్రజలు దుర్వాసనతో ముక్కు మూసుకొని వెళ్ళవలసిందని మరియు వర్షాకాలంతో మరి ఇబ్బందిగా మారుతుంది, వ్యర్థ పదార్థాలను అక్కడే తినుకుంట కుక్కలు ఒకేసారి రోడ్లపై రావడతో బైకులపై వెళ్లేవారు కింద పడిపోయి హాస్పిటల్ పాలవుతున్నారు. ఇట్టి విషయంపై ఎన్నిసార్లు న్యూస్ రాసిన అధికారులు దీనిపై చర్య తీసుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు దీనిపై చర్య తీసుకుని ఈ ప్రాంతంలో వ్యర్థ పదార్థాలు వేయరాదని నిత్యం తిరిగే ప్రజలు అంటున్నారు.

## పల్లె పల్లెలో బడిబాట కార్యక్రమం

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 10 :

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలో



సోమవారం నిర్వహించడం జరిగింది.బడిబయట ఉన్న పిల్లలందరూ పాఠశాలలో చేరాలని,విద్యార్థులందరికి పాఠశాలలో ఉచితంగా యూనిఫార్మ్,పుస్తకాలు,నోట్ పుస్తకాలు,మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తారని జడ్పీటీసీ రాందాస్ నాయక్ అన్నారు.

ఈ సందర్భంగా జడ్పీటీసీ రాందాస్ నాయక్,ప్రధానోపాధ్యాయులు తిమ్య నాయక్ మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫార్మ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఉన్నత పాఠశాలలో కూడా స్మార్ట్ క్లాస్ రూమ్ఏర్పాటు చేశారని,ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులను ఉన్నత తీరాలకు చేర్చాల్సిందిగా కోరడం జరిగినది.అన్ని పాఠశాలలో ఆట స్థలాలు కలవు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్యా నాయక్,మండల తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లింగప్ప,ఎపీసీ చైర్మన్ కొత్త అలివేలు,మహిళా సమాఖ్య కార్యదర్శి సాయిలమ్మ,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వచ్చే వ్యాధులు - నివారణ చర్యలపై అవగాహన కరపత్రం

శేరిలింగంపల్లి,జూన్10 (ప్రజాజ్యోతి)

ఉదయం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు - నివారణ చర్యలపై ముద్రించిన అవగాహన కరపత్రాన్ని డాక్టర్ జి రాజు యాదవ్, సివిల్ సర్జన్ - జిల్లా వైద్యసేవల సమన్వయ కర్త వారి కార్యాలయమైన రంగారెడ్డి జిల్లా హస్పిటల్, కొండాపూర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణములో తేమ ఎక్కువగా ఉంటుంది.



అందువలన బ్యాక్టీరియా,వైరస్ లు, ఫంగస్ మరియు దోమలు వృద్ధి చెందేందుకు అనువైన కాలం. వర్షాకాలంలో ఇమ్యూనిటీ కొంత తగ్గి శరీరం బలహీన పడుతుంది. దీనివలన అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతులో కఫం, వైరల్ ఫివర్ లాంటి వాటి బారిన పడతారు. దీనికితోడు దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన అతిసారం, డెంగ్యూ, మలేరియా, మెదడువాపు లాంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొనిన యెడల వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు.వీలైనంత వరకు బయటి ఆహార పదార్థాలను ఉపయోగించడం మానాలి. మనం తినే ఆహారం తగు పాళ్ళలో ఉడికించి వేడివేడిగా తినాలి. ఐసు క్రీములు, కూల్ డ్రింక్స్ వంటి శీతల పానీయాలను ఇంట్లోనే తయారు చేసుకోవాలి.పండ్లు, కూరగాయలను శుభ్రం చేసిన తరువాతనే ఉపయోగించాలి. ఆహార పదార్థాలపై ఈగలు,బొద్దింకలు వాలకుండా చూసుకోవాలి. కాచి చల్లార్చిన మంచి నీరే తాగాలి. నిత్యము వ్యాయామం, మెడిటేషన్, యోగా,నడక వంటివి కనీసం నలభై నిమిషాలు చేయాలి. పౌష్టికాహారంతో పాటు తృణధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలి. అలానే ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాలు మొదలైన వాటి వినియోగానికి దూరంగా ఉండటంతో పాటు వంట ఇంట్లో లభించే మసాలా దినుసులతో (ధనియాలు, లవంగ, యాలకులు, దాల్చిన చెక్క, మిరియాలు, జిలకర అల్లం లేదా శొంఠి) పొడిని తయారు చేసుకుని, వేడినీటిలో ఈ పొడిని చిటికెడు వేసుకుని ఉప్పు లేదా నిమ్మరసం కలుపుకొని పరగడపున ఈ కషాయం తీసుకుంటే ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించవచ్చును అని తెలిపారు. వ్యాధి నివారణ చికిత్స కన్నా మిన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మారబోయిన సదానంద యాదవ్, వాణి సాంబశివరావు,ధర్మసాగర్, బాలన్న, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల వద్దు గవర్నమెంట్ పాఠశాల ముద్దు

### హిందీ పండిత్ వెంకటేశ్వర్లు

బషీరాబాద్ జూన్ 10 ప్రజా జ్యోతి

ప్రైవేట్ పాఠశాల వద్దు గవర్నమెంట్ పాఠశాల ముద్దు అని హిందీ పండిత్ వెంకటేశ్వర్లు అన్నారు. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో మన ఊరు మనబడి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్,యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు టీచర్స్ బృందం కలిసి గ్రామంలో వాడవాడల తిరుగుతూ పిల్లల తల్లిదండ్రులను కలిసి ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది, ఈ సందర్భంలో తెలుగు పండిత్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లల్ని ప్రభుత్వ గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించాలి, ఇంగ్లీష్ మీడియం బోధన ఉంటుంది,అనుభవంగల ఉపాధ్యాయులు ఉంటారు, ప్రభుత్వం తరఫునుండి విద్యార్థులకు దుస్తులు పంపిణీ, ఉచిత పుస్తకాలు,మధ్యాహ్న భోజనం, క్రీడలకు ఆటల స్థలం, విద్యార్థులకు పౌష్టికాహారంగా స్నాక్స్, ఉదయం పూట రాగి జావా, బాలికలకు మంచిగా మరుగుదొడ్లు, మంచి తరగతులు, సాంస్కృతి కార్యక్రమాలతో విద్యార్థి ఆల్ రౌండ్ డెవలప్మెంట్ గురించి వివరించారు. మన ఊరు గ్రామంలోని మన పాఠశాలల్లోనే ఉన్నాయి కాబట్టి ప్రతి పిల్లవాణ్ణి గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించి, మంచి ప్రయోజకుడు అయ్యేటట్లు మన ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతారని, ప్రభుత్వ పాఠశాలలో చదివినోళ్లు ఎన్నో ఉద్యోగాలు చేస్తున్నారని




మన గ్రామానికి చెందిన ప్రతి పిల్లోడిని మన జీవన్గి పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్ రాములు, జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు నాగరాజు , టీచర్స్ దీవెన, ఇందిరా,జ్యోతి, గ్రామస్తులు బాలకృష్ణ, అంజిలప్ప, నర్సింలు,ఆనందం, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## కురిసింది మోస్తరు వానే.. కాని రోడ్లన్నీ జలమయం...

పరిగి, జూన్ 10 : (ప్రజా జ్యోతి)

కురిసింది మోస్తరు వానతో రోడ్లన్నీ జలయమంగా తయారయ్యాయి. కాలువల్లో మురుగునీరు ప్రవహించక రోడ్లపై మొత్తం నీరు నిండిపోయాయి ప్రజలు అడుగుతీసి అడుగు వేయాలంటే ఎక్కడ జారిపడతామోనని భయపడిపో తున్నారు. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు ఎక్కడికక్కడే చేరుతోంది. కాల్వలు పూడి మురుగు నీరు ప్రవహించే వీలు లేక నడిరోడ్లపై, గృహాల ముందు, గృహాల్లోకి నిల్వ చేరి దుర్గంధం వెదజల్లుతోంది. అంతేగాక దోమల ఆవాసులుగా మారడంతో విషజ్వరాలు, అంటువ్యాధులు, సోకే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



పరిగి పట్టణంలో మార్కెట్ యార్డ్ రోడ్డుకు దగ్గరలో ఆపేక్స్ డయాగ్నొస్టిక్, స్కానింగ్ సెంటర్ ముందు అండర్ డ్రైనేజీ లేకపోవటంతో నీరు దిగువకు వెళ్లక రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అపెక్స్, డయాగ్నొస్టిక్, స్కానింగ్ సెంటర్ ముందు రోడ్డు మొత్తం గుంతలుగా మారి కాలువలు లేక మురుగు నీరు నిల్వ ఉండడంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు, కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అనారోగ్యాలతో ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితులతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఇట్టి విషయాన్ని పరిగి పట్టణ మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించిన సమస్యపై స్పందించక పోవడంతో కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం చిన్నపాటి వర్షాలకి మురిగు నీరంతా ఇల్లాల్లో కి వెళుతున్నాయి అంటే భారీ వర్షాలు పడితే పరిస్థితి ఎలా ఉంటుందో మున్సిపల్ అధికారులు గుర్తించి ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గ్రామంలోకి చొరబడి గుంపులుగా దాడి చేస్తున్న కోతులు

### పట్టింపులేని అటవీశాఖ అధికారులు

### గ్రామంలో వేలాది కోతుల నుంచి రక్షణ కల్పించాలి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 10 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కోతులు గ్రామ ప్రజలు కోతులను చూస్తే భయంతో పరుగులు పెడుతున్నారు.అడవిలో ఉండవలసిన



కోతులు జనవాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి కొత్తపల్లి గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతుంది. ఏ గ్రామాలలో చూసినఅడవులు వదిలి గ్రామాలపై పడుతు జనాలపై దాడి చేస్తున్న ఇళ్లల్లోకి చొరబడి ఆహార పదార్థాలు చందరం మందరం చేస్తూ ఇంట్లో ఉన్న వస్తువులన్నీ ధ్వంసం చేస్తున్నాయి కోతులని బెదిరించడానికి వెళ్ళితే మనుషులపై తిరగబడి పిచ్చి పిచ్చిగా కరుస్తున్నాయి. సోమవారం ఉదయం ఎస్సీ కాలనీలో కోతులు గుంపుగా వచ్చి ఇళ్లలో చొరబడి జోగు సాహిత్యా ను గాయపరచడంతో నవాబుపేట్ ప్రభుత ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించడం జరిగింది. ఇళ్లలో నుంచి బయటికి రావాలంటే కోతుల భయంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్లలోకి దూరి తినుబండారాలు, వస్తువులు ఎత్తుకెళుతున్నాయి. కూరగాయలు



పండ్లు, కిరాణా షాప్ లో ఉన్న వస్తువులను చెట్లను పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి.కోతుల భయంతో కిరాణా షాపులు వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకున్నారు.కోతుల బెడదతో పెంకుటి ఇల్లు, రేకుల ఇల్లు బండల ఇండ్లపై కప్పులను ధ్వంసం చేస్తూ చిన్నచిన్న కుటుంబాలు కోతుల ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతుల నుంచి గ్రామస్తులు అటవీ అధికారులను ఇకనైనా స్పందించి కోతుల నుంచి మాకు విముక్తి కల్పించాలనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చెరువుల నిర్మాణంపై ఆసక్తి

- సహజ సౌందర్యానికి కేరాఫ్ అడ్రస్ - ఈ నయా ట్రెండ్కు ఆదరణ
- ఆక్వా స్టూడియోఎక్స్ వ్యవస్థాపకుడు, చెరువుల రూపకర్త సయ్యద్ ఫహాద్

శేరిలింగంపల్లి,జూన్10 (ప్రజాజ్యోతి):

ఉన్నత స్థాయి నివాసాలలో అందంగా చెరువులను నిర్మించే నయా ట్రెండ్కు ప్రాధాన్యత పెరుగుతోందని ఆక్వా స్టూడియోఎక్స్



వ్యవస్థాపకుడు,చెరువుల రూపకర్త సయ్యద్ ఫహాద్ తెలిపారు.విల్లాలలో ఈ చెరువులు పరిసరాలకు ప్రశాంతతను చేకూరుస్తున్నాయని తెలిపారు.చెరువులు సౌందర్యం, వినోదం, పర్యావరణంతో పాటు ఆస్తి విలువను పెంచుతుందన్నారు. చెరువులు అందమైన పరిసరాలు, ప్రశాంతత, సామరస్య భావాన్ని తెస్తుందన్నారు. వాటర్ ఫాల్స్ శబ్దం, చెరువు ఇది ఓదార్పు వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఇది సరైన ప్రదేశం అవుతుందన్నారు.నీరు పక్షులు, సీతాకోక చిలుకలు,ఇతర జంతుజాలాన్ని ఆకర్షిస్తుందన్నారు.ఇది ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణాన్ని ఏర్పరుస్తుందన్నారు.ఫొటోగ్రఫీకి అవకాశం ఇస్తుందన్నారు. చెరువులు వేడి వాతావరణంలో గాలిని చల్లబరచడం, తేమను జోడించడం ద్వారా వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు.పెరట్లో చెరువు కావాలనుకునే వారి కోసం.. ఇంటిగ్రేటెడ్ జలపాతంతో కూడిన గార్డెన్, రంగు రంగుల చేపల పెంపకం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు.కోయి చేప, జలపాతం రెండూ గార్డెన్ వాతావరణాన్ని మెరుగుపరుస్తాయన్నారు.చెరువులో సమతుల్య పర్యావరణ వ్యవస్థకు మద్దతుగా నిలుస్తుందన్నారు.రాళ్ళు,రాతి మార్గాలు, జల మొక్కలు, చెట్లు,పొదలు, పువ్వులు, నీటి అడుగున లైటింగ్, వడపోత వ్యవస్థలు, చెరువులో అమర్చిన ఎయిరేటర్లు సహజ సౌందర్యాన్ని అందిస్తాయని తెలిపారు. చెరువులను నిర్మించడం,నిర్వహించడంలో మొక్కలను జాగ్రత్తగా ఎంపిక చేయడం, కచ్చితమైన ప్రణాళిక, అమలుపై ఆధారపడి ఉంటుందన్నారు.బ్యాక్టీరియా, సహజ క్లారిఫైయర్లను ఉపయోగించడం కూడా నీటి స్పష్టతను నిర్వహించడానికి సహాయపడుతుందని తెలిపారు.ఒక దశాబ్దానికి పైగా అనుభవంతో వందలాది ప్రాజెక్టులు చేస్తూ.. ఇటీవల మై హోమ్ అంకురాలో వాటర్ ఫాల్స్ కోయి చెరువును అద్భుతంగా రూపొందించామని తెలిపారు. ఉత్కంఠభరితమైన వాటర్ బాడీ కచ్చితమైన హార్డ్ స్కేపింగ్,గార్డెన్ రూపొందించడానికి అపారమైన నైపుణ్యం, కృషి ప్రతిబింబిస్తుందన్నారు.ఆక్వా స్టూడియోఎక్స్ క్రిస్టల్ క్లియర్ నేచురల్ కోయి చెరువులను రూపొందించడంలో ప్రత్యేకత కలిగి ఉన్నామన్నారు.నివాసితులు, సందర్శకులు మై హోమ్ వద్ద విల్లాను అలంకరించే నిర్మలమైన అందాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారని తెలిపారు.

## రోడ్డు నిర్మాణం, నాలా పూడిక తీత పనులు చేపట్టాలి

### లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం

### ప్రజావాణి కార్యక్రమంలో లో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మౌలాలి, జూన్ 10, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వెంటనే రోడ్డు నిర్మాణం పనులు, నాలా పూడిక తీత పనులు చేపట్టాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని స్థానిక కార్పొరేటర్ గున్నా ల సునీత చంద్రశేఖర్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డీసీ రాజు అధ్యక్షతన నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలను ఆమె, అధికారు ల దృష్టికి తీసుకుని వచ్చారు. ఆరు నెలల క్రితం తవ్విన ఆర్టీసీ కాల నీ మెయిన్ రోడ్డును పను లను తక్షణమే ప్రారంభిం చాలని కోరారు. వర్షాకా లాన్ని దృష్టిలో ఉంచుకుని నాలాల లో డీసిల్టింగ్ పనులు వెంటనే చేపట్టా లన్నారు. ముఖ్యంగా సంతోషిమాత గుడి సమీ పంలో నాలా పూడిక తీసి, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా చూడాలన్నారు. అదే విధంగా దీన్ దయాల్ నగర్, కృష్ణానగర్ కాలనీ లు ముంపుకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. ప్యాచ్ వర్క్ పనులను తక్షణమే చేపట్టాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై అధికారులు వారం రోజు ల్లో స్పందించని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతా మని కార్పొరేటర్ స్పష్టం చేశారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు...

### 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన బాలకృష్ణ ఫ్యాన్స్...

కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 64వ



జన్మదినాన్ని పురస్కరించుకొని, కే పి హెచ్ బి బాలయ్య ఫ్యాన్స్ అట్లూరి దీపక్ చౌదరి ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలని ఫేజ్-1 లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలసాని హేమంత్, గోపికృష్ణ గూడూరి, గోగినేని గోపినాథ్, తుమ్మల మహేష్, సాయి కిరణ్ నెక్కంటి, ఆచంట రామారావు, మేడసాని చరణ్ కౌషిక్, యడ్లపల్లి సుమన్, వజ్జా భరత్, బోయపాటి హరికృష్ణ, కడియాల నవీన్, చైతన్య వల్లేటి, ప్రేమ్ హర్ష, వేణు చౌదరి కోడే(సిన్నా), మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి, బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :

సికింద్రాబాద్ లోక్ సభ నుంచి ఎంపీగా గెలిచి కేంద్రంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంగాపురం కిషన్ రెడ్డి ని, కరీంనగర్ లోక్ సభ ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ ని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఢిల్లీలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...

కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిబండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లోని రైల్వే ట్రాక్ వద్దగల గుడిసెలలో నివసిస్తున్న సంగేపులా బక్కయ్య అనారోగ్యంతో(లంగ్స్ ఇన్ఫెక్షన్) బాధపడుతుండగా అతని కుమారుడు శ్రీకాంత్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుని సంప్రదించగ, బండి రమేష్ ద్వారా వారిని నిమ్స్ హాస్పిటల్ కు పంపించి ఎస్టిమేషన్ లెటర్ తెప్పించి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోగ ముఖ్యమంత్రి సహాయనిధి ( ఎల్ ఓ సి) ద్వారా వారికీ ఒకలక్ష డెబ్బై అయిదు వేయిలు 1,75,000/- మంజూరు అయినవి అట్టి చెక్కును సోమవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శ్రీకాంత్, లలితా పాల్గొన్నారు.



## ఆట అవార్డు అందుకున్న వెనిగళ్ళ రవికుమార్..

తల్లాడ, జూన్ 10 (ప్రజా జ్యోతి న్యూస్): అమెరికాలోని అట్లాంటా నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన 18వ ఆటా ( అమెరికా తెలుగు అసోసియేషన్)మహాసభల సందర్భంగా చేతన గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ప్రెసిడెంట్) వెనిగళ్ళ రవికుమార్ కు ఆట అవార్డు




అందుకున్నారు. ఈ సందర్భంగా ఆట ప్రెసిడెంట్ మధు బొమ్మినేని చేతుల మీదుగా అందుకున్నారు. చేతన గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అమెరికా, భారతదేశం తో పాటు ఏడు దేశాల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, మహిళల సాధికారిక, పర్యావరణ, వివిధ కార్యక్రమాలు గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించారు. ఈ సందర్భంగా వెనిగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును చేతన ఫౌండేషన్ లో అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి వాలంటరీలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

## నారాయణ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం

### – కుటుంబ సభ్యులకు పరామర్శ

ఖమ్మం ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి. ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బాబాయ్ పుచ్చకాయల నారాయణ ఇటీవల నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో మృతి చెందగా , సోమవారం గ్రామంలో జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో నామ పాల్గొని, నారాయణ చిత్ర పటానికి పూల మాల వేసి,



సంతాపం తెలిపి, నివాలర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని ప్రార్థిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య , మరికంటి వేణు బాబు, బాణాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలలో తాగునీటి పంపుల సర్వే

ముదిగొండ జూన్ 10(ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 25 గ్రామపంచాయతీలలో తాగునీటి పంపులు కనెక్షన్ వివరాలు నమోదును పంచాయతీ సెక్రటరీలు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామాలలో సెక్రటరీలు ఇల్లు,ఇల్లు తిరుగుతూ తాగునీటి పంపుల సర్వేను ప్రత్యేక యాప్ లో ఫోటోతో సహా,వివరాలను నమోదు చేశారు.ఈసర్వేను మండల పంచాయతీ అధికారి పి సూర్యనారాయణ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పదిరోజుల్లో వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సెక్రటరీలకు సూచించారు. ఈకార్యక్రమంలో న్యాలక్ష్మీపురం,బాణాపురం, వమ్మి,కమలాపురం,పంచాయతీ



సెక్రటరీలు ఓబినబోయిన రాంబాబు,వేమూరి నాగమణి, నెల్లూరి మణి,మిక్కిలినేని రజిని తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు కబ్జాకు గురైతే సహించేది లేదు

### ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్

సత్తుపల్లి జూన్10 ప్రజా జ్యోతి..ఆర్. సి. చెరువు శిఖాలు కబ్జాకు గురి అయితే సహించేది లేదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇరిగేషన్ అధికారులను



హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండల ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ వచ్చింది అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెరువులపై ప్రత్యేక డ్రైవ్ చేసి కబ్జాకు గురి అవకుండా చుట్టూ బోర్డర్ ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేషన్ ఇవ్వాలని, నియోజకవర్గంలో చెక్ డాములు ఎన్ని అవసరము అనే విషయం తెలియజేయాలని,చెరువు దగ్గర తూములు సరిగా లేవని రైతుల నుండి నాకు కంప్లైంట్ వచ్చిందని దానిని సత్వర పరిష్కారం చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ కి సంబంధించి ఏమి కావాలన్నా ఎస్టిమేషన్ తయారు చేసి ఇస్తే వ్యవసాయ శాఖ మంత్రి దగ్గరికి వెళ్లి నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. చెరువులకు హద్దులు ఏర్పాటు చేసి రాళ్లు పాతాలని సూచించారు. నీటిపారుదలకు సంబంధించి ఏ సమస్య ఉన్న నాకు తెలియజేయాలని, వ్యవసాయ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి ,డి ఈ లు మరియన్న, వెంకటేశ్వర్లు ,ఏ ఈ లతోపాటు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,సుబ్బారెడ్డి గాదె చెన్నారావు,ఫక్రుద్దీన్ కమల్ పాషా,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,వెల్ది జగన్మోహన్ రావు,అట్లూరి సత్యనారాయణ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# అనుమతులు నిల్.. ఆకర్షణ ఫుల్..

## రేగళ్లలో రియల్ ఎస్టేట్ మాయాజాలం..

## ఏజెన్సీ చట్టాలకు మంగళం..

## 25 ఎకరాల్లో ప్లాట్లు చేస్తున్న బడాబాబులు

## చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**ఏజెన్సీ చట్టాలు బడా బాబులకు చుట్టాలుగా మారిపోతున్నాయి. అధికారుల అలసత్వంతో ప్రభుత్వ భూములు రోజురోజుకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకుపోతున్నాయి. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదంటూ మాట్లాడే అధికారులు చోటామోటా కబ్జాదారుల పై కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారే తప్ప అసలైన బడా బాబులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు వారికే**



**తెలియాలి. అదిరిపోయే హోర్డింగ్ బోర్డులు, ఆకర్షించే ఆఫర్లు తక్కువ రేట్లకే విలువైన ప్లాట్లు అంటూ ప్రచారం అదరకొడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు లేని వెంచర్లుకు అమ్మకాలు చేపడుతున్నారు. సొంత ఇండ్లు లేని మధ్య తరగతి ప్రజలు ఎన్నో ఏండ్లుగా దాచుకున్న సొమ్ముతో మంచి ప్లాట్ కొనుక్కుందామని అనుమతులు లేని వెంచర్లు వేస్తూ ప్లాట్లు అమ్ముతున్న దళారుల చేతుల్లో చిక్కి మోసపోతున్నారు. ఇలాంటి వెంచర్లు ఏజెన్సీ మండలాలైన లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాలలో వెలుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.**

కొత్తగూడెం, జూన్10, ప్రజాజ్యోతి లక్ష్మీదేవిపల్లి మండలం లోని ఏజెన్సీ ప్రాంతం లో ఓ వెంచర్ తమ వ్యాపార కార్యక్రమాలు ప్రారంభించేందుకు పావులు కదుపుతోంది. ఈవెంచర్ యొక్క ప్రాధాన్యత కలెక్టరేట్ కు కూతవేటు దూరమంటూ ప్రచారం పెద్దయెత్తున సాగుతోంది. వెంచర్



కు సంబంధించిన వివరాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి.


**25 ఎకరాల్లో ప్లాట్లు చేస్తున్న రియల్ ఎస్టేట్ నిర్వహకులు..**

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పంచాయతీ సర్వేనెంబర్ 98/ 2 లో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే కొందరు వ్యక్తులు 4.1/2 ఎకరాలకు డిపార్ట్మెంట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డిటిసిపి) అనుమతులు పొందినట్లు సమాచారం. అయితే పక్కనే గల మరో 21 ఎకరాల భూమిని అమాయకమైన గిరిజనుల దగ్గర నుండి కొనుగోలు చేసిన నిర్వాహకులు ఏకంగా మరో 21 ఎకరాల్లో ప్లాట్లు చేసీ అమ్మకాలు చేపట్టేందుకు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయా పనుల్లో కొందరు రైతులను కూలీలుగా మార్చి పనులు చేయిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కోట్లు విలువ చేసే భూమిని గిరిజనుల దగ్గర నుండి నయాన బయానో ముట్టజెప్పి వారి హస్తగతం చేసుకొని బడా బాబులు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అంతకు అంత ఎదిగిపోతున్నారు. లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు సంపాదించాలనే వ్యూహంతో గిరిజనుల భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి బినామీ పత్రాలు సృష్టించి కోట్ల రూపాయలు దండుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**ఏజెన్సీ చట్టాలకు మంగళం..**

కొత్తగూడెం నియోజకవర్గం లోని లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో రియల్ ఎస్టేట్ దందా జోరుగా కొనసాగుతుంది. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి గిరిజన, ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటూ బడా బాబులు కోట్లకు పడగలెత్తుతున్నారు. ఇంత జరుగుతున్న జిల్లా రెవిన్యూ ఉన్నత స్థాయి అధికారులు వ్యవహరిస్తున్న తీరు వారి విశ్వసనీయతను ప్రశ్నించేలా చేస్తుంది. అంతేకాక అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే నేపథ్యంలో జిల్లా యంత్రాంగం కొంత పక్షపాత ధోరణి అవలంబిస్తుందని అపవాదులు కూడా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు 1/70 యాక్ట్ చట్టాలను ఉల్లంఘించి అక్రమ పట్టాలు పొంది కోట్లు విలువ చేసే గిరిజనుల భూములు వారి హస్తగతం చేసుకున్నారు. ఏజెన్సీ లో గిరిజన భూములను క్రయవిక్రయాలు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారుల అలసత్వంతో అన్ని జరిగిపోతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అడ్డుకట్ట వేసి ఏజెన్సీ చట్టాలను పరిరక్షించాలని గిరిజన ప్రజలు కోరుచున్నారు.





## గ్రీవెన్స్ డే" లో వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

ఖమ్మం ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి. "గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం, గ్రామం నుండి నేలమలిఏసుబాబు, తనకు సర్వే నెంబర్ 133/5లో గల 0.20 ఎకరాల భూమిని వేరే వ్యక్తి ఆక్రమించుకున్నారని, న్యాయం చేయగలందులకు కోరగా, మండల తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. వేంసూరు మండలం ఎర్రగుంటపాడు నుండి వాసం లక్ష్మయ్య, తనకు 2 ఎకరాల భూమికి పాస్ పుస్తకం ఉన్నట్లు, అట్టి భూమి సర్వేకు దరఖాస్తు చేసినట్లు, సర్వే చేయించగలందులకు కోరగా, సర్వే అండ్ ల్యాండ్ ఏడి ని తగుచర్యలకై ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం మామూనూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో తమకు వృత్తి, నైపుణ్య పరీక్షలు నిర్వహించి సభ్యత్వం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా మత్స్య శాఖ ఏడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. శ్రీరామ్ నగర్, ఖమ్మం కు చెందిన కొత్తపల్లి శ్రీనివాసరావు, తనకు చింతకాని మండలం పాతర్లపాడు లో సర్వే నెం లు 19, 19/ఇ లో 2.04 కుంటల భూమి ఉన్నట్లు, పట్టాదారు కాలంలో, అనభవదారుని కాలంలో తన తండ్రి పేరుకు బదులుగా



ఇతరుల పేర్లు ఉన్నట్లు, ఇట్టి నమోదును సవరించవలసినదిగా కోరగా, తహశీల్దార్ కు తగుచర్య కై ఆదేశించారు. సత్తుపల్లి నుండి పఠాన్ పాష, తనకు పక్షవాతం వచ్చి, కాలు, చేయి పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు, తనకు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలందులకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్య కై ఆదేశించారు. పాల్వంచ నుండి ఎండి. అమీనా బేగం, తన కుమారుడు, తన భర్త ఉద్యోగం తీసుకున్నారని, తనను చూసుకుంటానని చెప్పినను, తనను పట్టించుకోవడం లేదని, తన కుమారుని వేతనం నుండి సగం వేతనం ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. శ్రీరాంనగర్ రోడ్ నెం. 9 నుండి బత్తుల వెంకటేశ్వర్లు, ధ%శీ%సలాపురం సర్వే నెం. 55ఈ, 55ఉ, 55ఊ, 55రు, 55రూ, 55లు, 55లూ గల వెంచర్ లకు లే అవుట్ పర్మిషన్ ఉన్నది, లేనిదీ తెలియజేసి, డాక్యుమెంట్లు ఇప్పించగలందులకు కోరగా, డిపిఓ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి, సిహెచ్. వెంకటరమణ, తాను దివ్యా%శీ%గుడినని, ఎంఏ, బిఇడి చదివినట్లు, ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ట్ర%శీ%క్ రోడ్, ఖమ్మం నుండి, జూలకంటి రమణమ్మ, తన భర్త స్వాతంత్ర్య సమరయోధుడిగా పెన్షన్ పొందేవారని, వారు చనిపోయాక ఇబ్బందులు వచ్చాయని, ప్రభుత్వ పథకాలు, ఇంటి స్థలం ఇప్పించగలందులకు కోరగా, కలెక్టరేట్ పర్యవేక్షకుని తగుచర్య కై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు సర్వే నెం. 7, 10, 11, 12 నందు గల భూముల పాస్ బుక్ దారులు ఎన్ఓసి మంజూరు కు కోరగా జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ నుండి బి. సత్యనారాయణ, మున్నేరు బ్రిడ్జి నుండి పెద్దతాండ వరకు వీధి దీపాల ఏర్పాటుకు కోరగా, ఖమ్మం రూరల్ మండల అభివృద్ధి అధికారికి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్లు పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జా దారుల పై చర్యలు తీసుకోండి

- ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు
- కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి
- విలేకరుల సమావేశం లో వెంకటాయ పాలెం బాధితులు

ఖమ్మం జూన్ 10 ప్రజా జ్యోతి: రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయ పాలెం గ్రామం లోని సర్వే నెంబర్ 99 లో ఉన్న య1.15 కుంటల భూమిని ప్రభుత్వం దళితులకు ఇచ్చిందని, ఆ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామానికి చెందిన బాధితులు కాంపాటి రవి, తగరం కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 1958లో జహీర్ అహ్మద్ అనే ఖమ్మం జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 99 లో య 1. 15 కుంటల భూమిని కాంపాటి పెద్ద వీరయ్య, కాంపాటి మల్సూర్, తగరం నాగమ్మ, భర్త: వీరయ్య తో పాటు, మరో పది మంది




దళిత కుటుంబాలకు ఉచితంగా భూమిని పంపిణీ చేశారని, దీనికి సంబంధించిన వివరాలు రెవెన్యూ రికార్డులలో అనగా పహాణిలో 'సర్కార్ ఆబాదీ' లో అని పొందుపరిచి ఉన్నదని తెలిపారు. ధరణి పోర్టల్ లో కూడా దళితులకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాలు అని చూపిస్తున్నాయని, అటువంటి స్థలాన్ని గ్రామానికి చెందిన కుతుంబాక రాజ, కుతుంబాక రవీందర్, (లేటు) కుతుంబాక శ్రీహరి, (లేటు) కుతుంబాక మధుసూదన్ అనే వ్యక్తులు దౌర్జన్యంగా, డాక్యుమెంట్లు లేకుండా ఈ స్థలాన్ని ఆక్రమించి, ఇళ్ళు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళు నిర్మించ కూడదని వివి పాలెం గ్రామ కార్యదర్శి మూడు నోటీసులు ఇచ్చారని, పై విషయములన్నీ గ్రామ కార్యదర్శికి, ఎం.పీ.వోకి, తహసీల్దార్ కి, ఆర్డిఓ కి, డి.పి.ఓ కి, కలెక్టర్ గారికి తెలియ పరచినామని వారన్నారు. కాబట్టి ఖమ్మం జిల్లా మంత్రులు అందరికీ, ఎస్సీ కమిషన్ కి, సిసిఎల్ హైదరాబాద్ వారికి, తెలియపరచుటకు ఈ ప్రెస్ మీట్ పెట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా జిల్లా మరియు రాష్ట్ర ప్రజలకు ఈ అన్యాయాన్ని తెలియ పరుస్తున్నామని వారన్నారు.

# జేఈఈ 2024 ఫలితాల్లో సత్తా చాటిన ఫిట్జీ విద్యార్థులు

హైదరాబాద్ ( ప్రజాజ్యోతి ) : జేఈఈ అడ్వాన్స్డ్ 2024 ఫలితాల్లో ఫిట్జీ హైదరాబాద్ విద్యార్థులు సత్తా చాటారు. జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రశంసిస్తూ.. లక్డీకాపూల్‌లోని అడోబ్ హోటల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిట్జీ సంస్థ డైరెక్టర్ డా. ఆనంద్ రామన్ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. ఆనంద్ రామన్ మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో 100



లోపు 4 ర్యాంకులు సాధించామని అన్నారు. అది ఫిట్జీ సంస్థలకు గర్వకారణం అని పేర్కొన్నారు. గంగా శ్రేయస్ 13వ ర్యాంకు, ప్రణీత్ సింగ్ భాటియా 32వ ర్యాంకు, హర్షిన్ పోసిన 72వ ర్యాంకు, శ్రీయశస్ మోహన్ కల్లూరి 92వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా జాతీయ స్థాయిలో 200 లోపు ఏడుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డైరెక్టర్ డా. ఆనంద్ రామన్ ఆకాంక్షించారు. అలాగే ఫిట్జీ సంస్థ మరిన్ని విజయలతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# సిక్కిం సీఎంగా తమాంగ్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి..**

దీంతో తమాంగ్ వరుసగా రెండో సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏప్రిల్ 19వ తేదీన 32 స్థానాలున్న సిక్కిం రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. వాటి



ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో ప్రేమ సింగ్ తమాంగ్ సారథ్యంలోని సిక్కిం క్రాంతికారి మోర్చ పార్టీ 31 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఆ రాష్ట్రాన్ని గత 25 ఏళ్లుగా సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎస్‌డీఎఫ్) పాలిస్తూ వచ్చింది. కానీ 2019 ఎన్నికల్లో సిక్కిం క్రాంతికారి మోర్చ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో ఆ రాష్ట్ర సీఎంగా ప్రేమ సింగ్ తమాంగ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో సైతం సిక్కిం ఓటర్లు.. తమాంగ్ పార్టీకే పట్టం కట్టారు. దాంతో ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, ప్రముఖులతోపాటు ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారు.

# ముగిసిన టీఎస్ పీజీఈసెట్ పరీక్ష

**మొదటిపేజీ తరువాయి..**

ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన సెషన్‌లో జియో ఇంజినీరింగ్ అండ్ జియో ఇన్ఫర్మెటిక్స్, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌లో 7,461 మంది అభ్యర్థులకు గానూ 7179 మంది హాజరయ్యారు. 96.22 శాతం మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్‌లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ వంటి కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌కు 5477 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 4898 మంది హాజరయ్యారు. 89.43 శాతం మంది పరీక్ష రాశారు.

# అనర్హులకు పెన్షన్ల తొలగింపు

**మొదటిపేజీ తరువాయి..**


పెన్షన్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కొందరు పైరవీ చేసి పెన్షన్లు తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాంటి వారి పెన్షన్ల తొలగింపు కేవలం ఖమ్మం జిల్లాకు మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందని మంత్రి చెప్పారు. పెన్షన్ల జారీలో పైరవీలు ఎలా సాధ్యం అవుతుంది, అనర్హులకు



ఆసరా పింఛన్ ఎలా ఇస్తామని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి ఆసరా పెన్షన్లపై చేసిన వ్యాఖ్యలపై చర్చ జరుగుతోంది. పెన్షన్లలో కోతలు తప్పవు అని పొంగులేటి వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. మరోవైపు తమ పెన్షన్లు ఎక్కడ తొలగిస్తారేమోనని అవ్వా తాతల్లో ఆందోళన మొదలైంది. అయితే అనర్హుల పింఛన్లు మాత్రమే రద్దు అవుతాయని, వారికి సంక్షేమ పథకాలు సైతం నిలిచిపోతాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యల్ని బట్టి అర్థమవుతోంది. మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇళ్ల నిర్మాణం మొదలవుతుందని శుభవార్త చెప్పారు. రెండో విడతలో ఇళ్ల పట్టాలతో కూడిన నిర్మాణం పూర్తిచేసి అందిస్తామని పొంగులేటి తెలిపారు. తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.

# ప్రైవేట్ దోపిడీ..!

## ఇష్టానుసారంగా ఫీజుల వసూళ్లు



పాఠశాలల్లో కానరాని ఫీజుల పట్టికలు

యథేచ్ఛగా పుస్తకాలు, డ్రెస్సుల విక్రయాలు


జిల్లా విద్యాశాఖ ఆదేశాలు భేఖాతారు

జిల్లాలో ఆటకెక్కిన ఫీజుల నియంత్రణ

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రజా జ్యోతి):

ఇష్టాను సారంగా ఫీజుల వసూలు

ప్రతి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం గుర్తింపు పొందే సమయంలో ఒక ట్రస్టును ఏర్పాటు చేసుకొని తద్వారా గుర్తింపు





పొందాలి. ఒక గవర్ని%శీ%గ్ బాడిని ఏర్పాటు చేసి అందులో ఒక ఉపాధ్యాయుడిని, ప్రధానోపాధ్యాయుడిని, కరస్పాండెంట్, ఛైర్మెన్, ఇద్దరు ఫేరెంట్స్ ను నియమించాలి. తద్వారా ఫీజులు ఎంత వసూలు చేయాలో నిర్ణయించి, ఆ ఫీజుల వివరాలు అందరికి కనిపించేలా పట్టికపైన ఉంచాలి. జిల్లాలోని ఏ ఒక్క పాఠశాల నిబంధనలు పాటించడం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. గవర్నింగ్ బాడీలు పాఠశాల యాజమాన్యాలు అనుకూలమైన వారిని సభ్యులుగా చేర్చి బాడీ తతంగాన్ని మమ అనిపిస్తున్నారు. ఫీజులను నియంత్రి%శీ%చే వారు లేక ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కళాశాల విద్య ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఉండటం, పాఠశాల స్థాయి విద్య ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవటంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు.

అధిక ధరలకు పుస్తకాలు

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో చాలా వరకు పుస్తకాలు, ఏక రూప దుస్తువులు అధిక ధరలకు విక్రాయిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఖచ్చితంగా పుస్తకాలు మా పాఠశాలలోనే కొనాలని తమదే ప్రత్యేకమైన పాఠ్యంశాలతో కూడిన సిలబస్ ఉంటుందని చెబుతున్నారు. విద్యార్థికి పాఠ్యంశాలు అర్థం కాకపోతే తమదే బాధ్యత కాదని తల్లిదండ్రులతో సిబ్బంది వాగ్వివాదం చేస్తారు. ఖచ్చితంగా తమ వద్ద పుస్తకాలు కొనాలని హుకుం జారీ చేస్తున్నారు. చేసేదేమి లేక తల్లిదండ్రులు అధిక ధరలకు పుస్తకాలు కొనుగోలు చేస్తున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు. శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి, వనపర్తి పాఠశాల నిబంధనలు అతిక్రమించి అధిక ఫీజులు వసూలు చేసిన, పట్టికపైన్ ఫీజుల పట్టిక పెట్టకపోయిన ప్రైవేట్ పాఠశాలపై శాఖ పరమైన చర్యలు తప్పవు. పుస్తకాలు, యూనిఫామ్ వంటివి పాఠశాలల్లో అమ్మవద్దని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం.

**వనపర్తి జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ అటకెక్కింది. అందరికి కనిపించేలా ఫీజుల పట్టికపై ఉంచాల్సి ఉన్న అధి ఎక్కడ అమలు కావడం లేదు. పాఠశాలల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తువులు అధిక ధరలకు విక్రయించరాదని ఇప్పటికే జిల్లా విద్యాశాఖ ఆదేశించినప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదు. పైగా తమ వద్దే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఫీజుల నియంత్రణపై ప్రశ్నించేవారు లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నాయి. జిల్లా పరిధిలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రతి ఏడాది విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్న అవి పూర్తిగా అమలు కావడం లేదు.**

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి- మంత్రి ధనసరి అనసూయ

ఖమ్మం ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి



అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధుల పట్ల, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి హైదరాబాద్ నుండి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు, వరదల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే కూల్చి వేయాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదల ధాటికి నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజన్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ ఎస్. వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై విచారణ వేగవంతం

**మొదటిపేజీ తరువాయి..**

ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది, విచారణకు సంబంధించిన పలు విషయాలనుసోమవారం మీడియాకు కాళేశ్వరం కమిషన్ చీఫ్ చంద్ర ఘోష్ వెల్లడించారు. విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. సోమవారం 7 మందికి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని అన్నారు. మంగళవారం 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. మొన్నటి వరకు తెలంగాణలో ఎలక్షన్ కోడ్ ఉందని.. అందుకే కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. అన్ని విషయాలు రానున్న రోజుల్లో బయటకు వస్తాయని స్పష్టం చేశారు. విచారణకు వచ్చే అధికారులకు నోటీస్ ఇచ్చామన్నారు. ప్రాజెక్ట్ అవకతవకలపై 54 ఫిర్యాదులు వచ్చాయని..



విచారణ ముమ్మరం చేస్తామన్నారు. ఫిర్యాదులో నష్టపరిహారానికి సంబంధించినవి కూడా వచ్చాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌కు కట్టిన ఏజెన్సీలను విచారణకు రావాలని నోటీసులు జారీ చేశామని అన్నారు. నిజాలు తెలుసుకునేందుకు అందరి వద్దా ఉన్న సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ 30వ తేదీ లోపు విచారణ పూర్తి కాదని.. ఇంకా సమయం పడుతుందని చెప్పారు. విచారణ వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేనని అన్నారు. టెక్నికల్ అంశాల విచారణ పూర్తి అయ్యాక, రెగ్యూలర్, ఆర్థిక, అంశాలపై విచారణ మొదలు అవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రిపోర్టులు అన్ని అందాయని.. వాటి పరిశీలన జరుగుతుందని చంద్ర ఘోష్ పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగం ఒక సంచలనాత్మక ఆవిష్కరణ

## – రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ (రెపా) ఏర్పాటు

హైదరాబాద్ ( ప్రజాజ్యోతి ) : రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ (రెపా)ను అధికారికంగా ఆవిష్కరించడంతో రియల్ ఎస్టేట్ రంగం ఒక సంచలనాత్మక ముందడుగు పడిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ల్యాండ్‌మార్క్ ఈవెంట్ రియల్ ఎస్టేట్ పరిశ్రమ నుండి విభిన్నమైన వాటాదారుల సమూహాన్ని ఒకచోట చేర్చి, సహకారం, ఆవిష్కరణ,వృద్ధిని ప్రోత్సహిస్తుందని అన్నారు. రెపా అనేది జీవం పోసుకున్న టిఎస్వి ప్రసాద్ (ఛైర్మన్), సిఎ రాజేష్ డొంకేశ్వర్ (వైస్ చైర్మన్)ల ఆలోచన నెట్‌వర్క్ రియల్ ఎస్టేట్ రంగంలో నిమగ్నమైన నిపుణులు సంస్థలను కనెక్ట్ చేయడానికి, సహకరించడానికి అనేక అవకాశాలను ఉపయోగించుకోవడానికి బలమైన ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.సిఎ రాజేష్ డొంకేశ్వర్ హెూలిస్టిక్ కార్పొరేట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఇది ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, వర్చువల్ సిఎఫ్ఓ సర్వీస్ ప్రొవైడర్ సంస్థ అని అన్నారు. రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ (రెపా) ఆవిష్కరించబడినందున రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన పురోగతికి సిద్ధంగా ఉంది. ఈ ఈవెంట్ వాసవి గ్రూప్ ద్వారా స్పాన్సర్ చేయబడింది,ఎస్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంపంగి





ఇన్‌ఫ్రా ప్లాటినం స్పాన్సర్‌లచే అందించబడిందన్నారు. ఇది పరిశ్రమను ఏకీకృతం చేయడానికి, ఉన్నతీకరించడానికి రూపొందించబడిన పరివర్తన వేదిక ప్రారంభాన్ని సూచిస్తుందని అన్నారు.

# ఆప్‌కు సుప్రీంలో ఊరట.. కార్యాలయం ఖాళీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ,జూన్10:

సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీకి ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ఏరియాలో గల ఆప్ ప్రధాన కార్యాలయాన్ని ఖాళీ చేసేందుకు గతంలో విధించిన గడువును సుప్రీంకోర్టు పొడిగించింది. గతంలో జూన్ 15 లోగా ఆప్ ఆఫీస్‌ను ఖాళీ చేయాలని గడువు విధించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఇప్పుడు ఆ గడువును ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ఏరియాలో ఆప్ ప్రధాన కార్యాలయం ఉన్నది. అయితే ఢిల్లీ హైకోర్టుకు సంబంధించిన మౌలిక సదుపాయాలను మరింత విస్తరించేందుకు ఆప్ కార్యాలయం ఉన్న ప్రదేశాన్ని హైకోర్టుకు కేటాయించారు. ఈ నేపథ్యంలో జూన్ 15లోగా ఆప్ పార్టీ ఆఫీస్‌ను ఖాళీ చేయాలని సుప్రీంకోర్టు గడువు విధించింది. అయితే ఆప్ అభ్యర్థన మేరకు ఆ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించింది. కాగా, సుప్రీంకోర్టు తీర్పుపై ఆప్ హర్షం వ్యక్తంచేసింది. సుప్రీంకోర్టు తమ కార్యాలయాన్ని ఖాళీ చేయాల్సిన గడువును మరో రెండు నెలలు పొడించడం సంతోషకర పరిణామమని ఆప్ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. తాజా తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తమ పార్టీ కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని కేంద్రాన్ని ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.'ఆప్ ఢిల్లీ పార్టీ అయినప్పుడు ఒక కార్యాలయం కావాల్సి వచ్చింది. ఆప్ జాతీయ పార్టీగా మారగానే మరో కార్యాలయం అవసరమైంది. దాంతో కేంద్ర ప్రభుత్వం మా కార్యాలయాలకు కావాల్సిన స్థలాలను కేటాయిస్తుందని సుప్రీంకోర్టు చెప్పింది. దాంతో మాకు స్థలాలు కేటాయించాలని మేం కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నాం. కానీ ఇంతవరకు కేంద్రం మాకు ఎలాంటి స్థలాన్ని కేటాయించలేదు' అని భరద్వాజ్ వెల్లడించారు.





# గొర్రెల స్కామ్‌లో ఏసీబీ దూకుడు

**మొదటిపేజీ తరువాయి..**

పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, తలసాని ఓఎస్డీ కళ్యాణ్ లను కస్టడీకి తీసుకున్నారు. కాగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో ఏసీబీ అధికారులు సోమవారం నుంచి మూడు రోజుల పాటు రామ్ చందర్ నాయక్, కళ్యాణ్‌లను కస్టడీ విచారణ చేయనున్నారు. గొర్రెల స్కామ్‌లో ఇప్పటికే 10 మందిని నిందితులుగా గుర్తించి పలువురిని అరెస్ట్ చేశారు. గొర్రెల స్కామ్‌లో మొదట రూ. 2.10 కోట్లు దారి మళ్ళినట్టు గుర్తించారు. పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామ్ చందర్ నాయక్ , ఓఎస్డీ కళ్యాణ్ అరెస్ట్‌తో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. దీనికి సంబంధించి కీలక ఆధారాలు సేకరించింది. కస్టడీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాంట్రాక్టర్ మోహినుద్దిన్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967